PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 161, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 01 - ఆగష్టు - 2026 , వెల రూ.5/-

## రాహుల్ గాంధీ అందుకే ప్రజలతో కనెక్ట్ కాలేకపోతున్నారు: విజయసాయిరెడ్డి



- రాహుల్ గాంధీపై విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- రాహుల్ హిందీ.. ఇంగ్లీష్ నుంచి అనువదించినట్లు ఉంటుందని విమర్శ

2లో

## కర్ణాటకకు రావొద్దు.. తమిళనాడు సీఎం విజయ్‌కు డీకే శివకుమార్ సూచన



2లో

కావేరి ఉద్రిక్తతల పర్యటన సరికాదని సూచన
అఖిలపక్ష సమావేశం తర్వాత కొత్త తేదీ
వర్షాలతో పరిస్థితులు మెరుగుపడతాయని డీకేఎస్ ఆశాభావం
మేకెదాటు ప్రాజెక్టు తమిళనాడుకూ ఉపయోగకరమన్న శివకుమార్

## అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక



2లో

- పోలీసులు హద్దులు దాటితే ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్
- ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డిపై విచారణ

# టేకాఫ్‌కు ఉత్తరాంధ్ర సిద్ధం..

## మోదీజీ మీ రాకకోసం ఎదురుచూస్తున్నాం: చంద్రబాబు

- ★ "నేడు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నాం
- ★ ఇది దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి"
- ★ ప్రధాని పోస్ట్‌ను సీఎం చంద్రబాబు షేర్ చేశారు
- ★ "ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. మోదీజీ.. మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం"





అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. దీన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "నేడు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు మిగతా 2 లో

### సూపర్ ఎల్ నినో సమయంలో

# ప్రతి నీటి బొట్టు విలువైనదే....

## పవన్ తో సమావేశమైన నిమ్మల రామానాయుడు

- రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై చర్చించిన నేతలు
- నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్న పవన్
- నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ సాగు మార్గాలపై దృష్టి సారించాలి



అమరావతి: రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న సాగునీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టు ఎంతో అమూల్యమైనదని, కాలువల్లో పూడిక తీత, గట్ల లీకేజీల నివారణ వంటి తక్షణ చర్యల ద్వారా మిగతా 2 లో



2లో

## ఏపీలో 'సర్' ముసాయిదా ఓటరు జాబితా విడుదల.. నియోజకవర్గాల వారీగా వివరాలివీ..

3.71 కోట్ల మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారు
మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో 89.22 శాతం మంది ఫారాలు ఇచ్చారు
15.22 లక్షల మందిని మృతులుగా గుర్తించారు
22.30 లక్షల మంది శాశ్వతంగా మారినట్లు లేదా గైర్హాజరైనట్లు నిర్ధరించారు




## భోగాపురం నుంచి రూ.17,900 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని
- నేడు మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం... పీఎంఓ అధికారిక ప్రకటన విడుదల

అమరావతి/హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు (ఆగస్టు 1) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఏపీలో సుమారు రూ.17,900 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు మిగతా 2 లో



2లో

## పేపర్ లీక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..

### రాజ్యసభలోనూ ఆమోదం పొందిన బిల్లు

- రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే అమల్లోకి చట్టం
- గరిష్ఠంగా రూ.10 కోట్ల జరిమానా
- జైలు శిక్ష, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ
- ఎన్‌టీఏపై ప్రతిపక్షం విమర్శలు
- సమగ్ర సంస్కరణలపై కొనసాగుతున్న డిమాండ్

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, పేపర్ లీక్‌లను అరికట్టడం లక్ష్యంగా తీసుకొచ్చిన మిగతా 2 లో



2లో

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ!

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉగ్రరూపం
- భద్రాచలం వద్ద 44 అడుగులకు చేరుకున్న నీటిమట్టం



### రేషన్ కార్డుదారులకు ఊరట..

## ఈ-కేవైసీ గడువు పెంపు

- రేషన్ ఈ-కేవైసీ గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు
- రాష్ట్రవ్యాప్తంగా కొత్త గడువు అమలు
- భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం
- ఈ-కేవైసీ లేకున్నా మూడు నెలల రేషన్ పంపిణీ
- శనివారం నుంచి ఒకేసారి సరుకుల పంపిణీ

# మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు

## పనితీరు కనబరిచినందుకు రాజీనామా చేయాలా?

- ★ విద్యాశాఖ మంత్రిగా రేవంత్ వైదొలగాలని కొందరు అంటున్నారు
- ★ నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నందుకా?
- ★ టీచర్ల నియామకం, పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకా?
- ★ ఫిన్‌లాండ్, జర్మనీలో పర్యటించిన టీచర్లతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి
- ★ 2034 వరకు ప్రజా ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని వెల్లడి



హైదరాబాద్: స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి 2014 వరకు ప్రధానులుగా ఉన్నవాళ్లు చేసిన మొత్తం అప్పు రూ.50 లక్షల కోట్లు అని సీఎం రేవంత్ అన్నారు. 2014 నుంచి 2026 వరకు ప్రధాని మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు అని చెప్పారు. ఇప్పటి వరకు దేశంపై ఉన్న మిగతా 2 లో



2లో

## పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు

### నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

- ఫార్ములా-ఈ రేసు కేసుకు సంబంధించి కోర్టు విచారణకు హాజరైన కేటీఆర్
- తదుపరి విచారణకు ఆగస్టు 25కి వాయిదా వేసిన కోర్టు

## కర్ణాటకకు రావొద్దు..
## తమిళనాడు సీఎం విజయ్‌కు డీకే శివకుమార్ సూచన

తమిళనాడు: కావేరి వివాదం నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బెంగళూరు పర్యటనను వాయిదా వేసుకోవాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సూచించారు. ఆగస్టు 3న మంత్రులతో కలిసి బెంగళూరుకు వస్తానని విజయ్ తెలిపారని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యటన సరైనది కాదని తాను వివరించినట్లు చెప్పారు. విధానసౌధలో ఉప ముఖ్యమంత్రి జి.పరమేశ్వర, జలవనరుల శాఖ మంత్రి రామలింగారెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడిన శివకుమార్.. అతిథులు వచ్చినప్పుడు ఆహ్వానించడం తమ బాధ్యతని అన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరైనా నిరసనలు చేపట్టినా, నినాదాలు చేసినా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. అందుకే కొంతకాలం ఓపిక పట్టాలని విజయ్‌ను కోరినట్లు వెల్లడించారు. ఆదివారం జరగనున్న అఖిలపక్ష సమావేశం తర్వాత తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని శివకుమార్ తెలిపారు. ప్రస్తుతం కర్ణాటకలో వర్షాలు కురుస్తుండటంతో జలాశయాల్లోకి నీటి ప్రవాహం పెరుగుతోందని, దీంతో చర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కొత్త తేదీ ఖరారు చేస్తామని చెప్పారు. మేకెదాటు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టు కర్ణాటకతో పాటు తమిళనాడుకూ ప్రయోజనం చేకూరుస్తుందని శివకుమార్ అన్నారు. ఈ ప్రాజెక్టు తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసమేనని, సాగునీటి అవసరాలకు కాదని స్పష్టం చేశారు. కావేరి జలాల పంపిణీపై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తామని, అయితే వర్షాభావం, నీటి లభ్యత వంటి ప్రస్తుత పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ అందుకే ప్రజలతో కనెక్ట్ కాలేకపోతున్నారు

అమరావతి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత రాజకీయాల్లో రాహుల్ గాంధీ ప్రజలతో మమేకం కాలేకపోవడానికి గల కారణాన్ని విశ్లేషిస్తూ ఆయన భాషా నైపుణ్యాలపై విమర్శలు గుప్పించారు. విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ, “రాహుల్ గాంధీ సహజంగా ఇంగ్లీష్ లో బాగా మాట్లాడతారు. కానీ, భారతదేశంలో రాజకీయాల్లో గెలవాలంటే ప్రజలు రోజూ మాట్లాడే భాషలో ప్రావీణ్యం ఉండాలి. రాహుల్ హిందీ వింటుంటే, ఎవరో అనువదించి చెబుతున్నట్లు ఉంటుంది” అని వివరించారు. ఆయన హిందీలో ఇంగ్లీష్ పదాలు, యాస స్పష్టంగా కనిపిస్తాయని, స్థానిక నుడికారాలు, జాతీయాలు అసలు ఉండవని పేర్కొన్నారు. “రాహుల్ గాంధీ ఇంగ్లీష్‌లో ఆలోచించి హిందీలో మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. ఈ కారణంగానే ఆయన సామాన్య ప్రజలతో సరిగ్గా కనెక్ట్ కాలేకపోతున్నారు” అని విజయసాయిరెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రజల భాషలో మాట్లాడటమే రాజకీయ విజయానికి పునాది అని, ఆ విషయంలో రాహుల్ వెనుకబడ్డారని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.

## అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: పోలీస్ శాఖ అంతర్గత క్రమశిక్షణ, పోలీస్ ప్రతిష్ఠ విషయంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కఠిన వ్యాఖ్యలు చేశారు. ఓల్డ్ సిటీలోని సింహవాహిని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల చోటుచేసుకున్న వరుస వివాదాలపై స్పందిస్తూ, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగత ప్రవర్తనలో గానీ హద్దులు దాటే అధికారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై వచ్చిన ఆరోపణల కేసు విచారణ పూర్తిగా నిష్పాక్షికంగా కొనసాగుతుందని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని సజ్జనార్ తెలిపారు. ఏ స్థాయి అధికారి అయినా అక్రమ సంబంధాలు, వేధింపులకు పాల్పడినట్లు తేలితే డిపార్ట్‌మెంట్ తరపున కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్, మలక్‌పేట్, దోమలగూడ ఠాణాల పరిధిలోని ఘటనలు, ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సస్పెండ్ చేశామని గుర్తుచేశారు. ఎస్బీ (స్పెషల్ బ్రాంచ్) ద్వారా నిఘా ఉంచి, వివాదాస్పద పోలీసుల వివరాలు సేకరిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. పోలీస్ శ్రేణులు తమ ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలని, యూనిఫాం చాటున అనాలోచిత చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. బాధితులకు న్యాయం అందించడమే పోలీస్ వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యమని, కొందరు వ్యక్తుల వల్ల మొత్తం శాఖకు మచ్చ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి..
## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ!

గోదావరి: ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. భారీగా వచ్చి చేరుతున్న వరద నీటితో ఈ ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 44 అడుగులకు చేరింది. ప్రస్తుతం 9,74,666 క్యూసెక్కుల మేర ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. వరద ఉధృతికి కల్యాణకట్ట, స్నాన ఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి. సాయంత్రానికి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసింది. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు రెవెన్యూ, విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలెవరూ గోదావరి వైపు వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు. మరోవైపు తెలంగాణవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్, మిడ్‌మానేరు, సింగూరు, ఎల్లంపల్లి, జూరాల వంటి ప్రధాన ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. కాళేశ్వరం వద్ద కూడా గోదావరి నీటిమట్టం 11.29 మీటర్లకు చేరి ప్రమాద స్థాయికి దగ్గరగా ప్రవహిస్తోంది. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## మోదీకి ఇస్లామాబాద్ నుంచి ఆహ్వానం? పాకిస్థాన్ సంకేతాలు..!

ఢిల్లీ: 2027లో ఇస్లామాబాద్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని పాకిస్థాన్ సంకేతాలు ఇచ్చింది. ఎస్‌సీఓ నిబంధనల ప్రకారం సభ్య దేశాల అధినేతలందరికీ ఆహ్వానాలు పంపడం ఆతిథ్య దేశం బాధ్యత అని పాకిస్థాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. ఆ ప్రక్రియలో భాగంగానే భారత్‌కూ ఆహ్వానం అందుతుందని స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎస్‌సీఓలో సభ్య దేశమైన భారత్‌కు కూడా మిగతా దేశాల మాదిరిగానే అధికారిక ఆహ్వానం పంపుతామని చెప్పారు. ఇది ఎలాంటి ప్రత్యేక నిర్ణయం కాదని, సంస్థ అమలు చేస్తున్న విధానంలో భాగమేనని వివరించారు. మరోవైపు ఫిలిప్పీన్స్‌లో జరుగుతున్న ఆసియాన్ సమావేశాల సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మధ్య భేటీ జరగనున్నట్లు వస్తున్న వార్తలపై కూడా స్పందించారు. అలాంటి సమావేశం కోసం భారత్ నుంచి ఎలాంటి అభ్యర్థన తమకు అందలేదని పాకిస్థాన్ తెలిపింది. ఎస్‌సీఓలో అధ్యక్ష బాధ్యతల మార్పిడి విధానంలో భాగంగా 2027 సదస్సుకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. చైనా, రష్యా, భారత్, పాకిస్థాన్‌తో పాటు మొత్తం 10 దేశాలు ఈ సంస్థలో సభ్యులుగా ఉన్నాయి. యురేషియా ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక సహకారాన్ని పెంపొందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం.

## భారత్‌పై ట్రంప్ ప్రభుత్వ ప్రత్యేక దృష్టి..
## కొత్త దౌత్య వ్యూహం సిద్ధం

ఢిల్లీ: ట్రంప్ ప్రభుత్వ కొత్త ప్రజా దౌత్య వ్యూహంలో భారత్‌కు కీలక స్థానం దక్కింది. ఆసియాపై మరింత దృష్టి సారిస్తూ విదేశాల్లో సమాచార వ్యాప్తి విధానాన్ని మార్చేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో భారత్, జపాన్ వంటి దేశాలకు ప్రాధాన్యం పెంచనున్నట్లు అమెరికా గ్లోబల్ మీడియా ఏజెన్సీ (యూఎస్ఏజీఎం) డైరెక్టర్ పదవికి నామినేట్ అయిన సారా రోజర్స్ వెల్లడించారు. అమెరికా సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ ముందు మాట్లాడిన రోజర్స్.. ఆసియా తమ ప్రాధాన్య ప్రాంతాల్లో ఒకటిగా ఉంటుందని చెప్పారు. చైనా, ఇతర నిరంకుశ దేశాల దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహం అవసరమని అభిప్రాయపడ్డారు. వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, రేడియో ఫ్రీ యూరప్ వంటి అంతర్జాతీయ ప్రసార సంస్థలను యూఎస్ఏజీఎం నిర్వహిస్తోంది. భారత్, జపాన్‌లో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఆ దేశాలపై తాను ఎక్కువగా దృష్టి పెట్టినట్లు రోజర్స్ తెలిపారు. ఈ దేశాలకు సంబంధించిన పోస్టులను సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేసినట్లు చెప్పారు. సంప్రదాయ రేడియో, టెలివిజన్‌కే పరిమితం కాకుండా ప్రజలు ఎక్కువగా ఉపయోగించే డిజిటల్ వేదికలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో షార్ట్ వీడియోలు, పాడ్‌కాస్ట్‌లు, ప్రవాస భారతీయుల గ్రూప్ చాట్‌లు కూడా సమాచార వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయని రోజర్స్ పేర్కొన్నారు. స్వతంత్ర సమాచారం అందుబాటులో లేని దేశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. చైనాతో వాణిజ్యం, సాంకేతిక రంగం, రక్షణతో పాటు సమాచార రంగంలోనూ పోటీ పెరుగుతున్న వేళ ఈ మార్పులు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇరాన్ ఎయిర్‌లైన్స్‌కు మద్దతిస్తున్న
## భారత కంపెనీపై అమెరికా ఆంక్షలు

ఢిల్లీ: ఇరాన్‌కు చెందిన మహాన్ ఎయిర్ విమానయాన సంస్థకు సహకారం అందిస్తున్నాయన్న ఆరోపణలపై అమెరికా కఠిన చర్యలు చేపట్టింది. భారత్‌కు చెందిన ఒక సంస్థతో పాటు మొత్తం ఆరు సంస్థలు, వ్యక్తులపై గురువారం ఆంక్షలు విధించింది. ఈ సంస్థలన్నీ ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)కు పరోక్షంగా మద్దతిస్తున్నాయని అమెరికా ట్రెజరీ విభాగం ఆరోపించింది. ఆంక్షలకు గురైన సంస్థలు మహాన్ ఎయిర్‌కు జనరల్ సేల్స్ ఏజెంట్లుగా (జీఎస్ఏ) పనిచేస్తున్నాయని అమెరికా తెలిపింది. మహాన్ ఎయిర్ చాలాకాలంగా ఐఆర్‌జీసీకి సిబ్బంది, ఆయుధాలు, డ్రోన్ వ్యవస్థలను రవాణా చేస్తూ సాయపడుతోందని వాషింగ్టన్ పేర్కొంది. “ఐఆర్‌జీసీకి లేదా మహాన్ ఎయిర్‌కు ఆర్థిక, లాజిస్టిక్స్, వాణిజ్య మద్దతు ఇచ్చేవారు ఒక ఉగ్రవాద సంస్థ మనుగడకు సాయపడుతున్నట్లే” అని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాంటి వారిని గుర్తించి, వారిని అమెరికా ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆంక్షల జాబితాలో భారత్‌కు చెందిన స్కైజ్ ట్రావెల్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉంది. ఈ సంస్థ 2020 నుంచి మహాన్ ఎయిర్‌కు ఏజెంట్‌గా పనిచేస్తోందని, దీనికి ఢిల్లీ, శ్రీనగర్‌లలో కార్యాలయాలు ఉన్నాయని ట్రెజరీ విభాగం వివరించింది. మిగిలిన సంస్థలలో చైనాకు చెందిన షాంఘై వింగ్స్ ఇంటర్నేషనల్ లాజిస్టిక్స్, రష్యాకు చెందిన ఎయిర్ కార్గో ప్రో లిమిటెడ్, మరో చైనా సంస్థ షాంఘై ఎలైట్ ఇంటర్నేషనల్ ట్రావెల్, షాంఘై వింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ టాంగ్ జిన్ ఉన్నారు. మరోవైపు, ఐఆర్‌జీసీకి అనుబంధంగా పనిచేస్తున్న డేడ్‌నెగర్ స్టార్టప్ స్టూడియో అనే సంస్థపైనా అమెరికా చర్యలు తీసుకుంది. పశ్చిమాసియాలోని అమెరికా, ఇజ్రాయెల్ సైనిక పరికరాల లొకేషన్ల సమాచారాన్ని సేకరించి, ఇరాన్ సైనిక దాడులకు ఈ సంస్థ సహకరిస్తోందని అమెరికా ఆరోపించింది.

## పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు
## నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

హైదరాబాద్: “ప్రజల తరపున మేం చేసే పోరాటాలను ఇటువంటి తప్పుడు కేసులు ఎంతమాత్రం ఆపలేవు.. అంతిమంగా సత్యమే గెలుస్తుంది” అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఉదయం కోకాపేటలోని తన నివాసం నుంచి నేరుగా నాంపల్లి కోర్టుకు కేటీఆర్ చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రపూరితంగా అక్రమ కేసు బనాయించిందని ఆయన మండిపడ్డారు. మరోవైపు, తదుపరి విచారణకు కోర్టు ఆగస్టు 25కి వాయిదా వేసింది. కోర్టు ప్రక్రియ ముగిసిన అనంతరం, అకాల మరణం చెందిన పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఆయన నర్సంపేటకు బయలుదేరారు.

కేసు నేపథ్యం:

యూకేకు చెందిన ‘ఫార్ములా-ఈ ఆర్గనైజేషన్’కు నిబంధనలకు విరుద్ధంగా రూ. 55 కోట్లు మళ్లించారనే అభియోగంపై ఏసీబీ ఈ కేసు నమోదు చేసింది. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకోవడంతో, నిందితులుగా ఉన్న కేటీఆర్‌తో పాటు మాజీ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ అధికారి బీఎల్ఎన్ రెడ్డి తదితరులు న్యాయస్థానానికి హాజరయ్యారు.

## పేపర్ లీక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..
## రాజ్యసభలోనూ ఆమోదం పొందిన బిల్లు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, పేపర్ లీక్‌లను అరికట్టడం లక్ష్యంగా తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026కు పార్లమెంట్ ఆమోదం లభించింది. ఇప్పటికే లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లుకు గురువారం రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. దీంతో రాష్ట్రపతి అంగీకారం లభించగానే ఇది చట్టంగా అమల్లోకి రానుంది. కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. చర్చ సందర్భంగా ప్రభుత్వం, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడీ వాదనలు జరిగాయి. పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికే ఈ సవరణలు తీసుకొచ్చామని ప్రభుత్వం స్పష్టం చేసింది. భారీ జరిమానాలు, ప్రత్యేక కోర్టులు, వేగవంతమైన విచారణలతో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపింది. ఈ సవరణల ప్రకారం పేపర్ లీక్‌లకు పాల్పడిన వారిపై గరిష్ఠంగా రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జైలు శిక్షతో పాటు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తి చేసే నిబంధనలను కూడా చేర్చారు. పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడే ముఠాలపై మరింత కఠినంగా వ్యవహరించేందుకు ఈ మార్పులు ఉపయోగపడతాయని ప్రభుత్వం పేర్కొంది. 2024లో తీసుకొచ్చిన చట్టం అమలులో వచ్చిన అనుభవాల ఆధారంగానే ఈ సవరణలు రూపొందించినట్లు జితేంద్ర సింగ్ తెలిపారు. ఆ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. పేపర్ లీక్‌ల కారణంగా ఆత్మహత్యల సంఖ్య కూడా తగ్గిందని సభకు వివరించారు. అయితే ప్రతిపక్షం మాత్రం బిల్లుపై విమర్శలు గుప్పించింది. కేవలం శిక్షలు పెంచడం సరిపోదని, పరీక్షల నిర్వహణ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు అవసరమని డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపైనా ప్రశ్నలు లేవనెత్తింది. మరోవైపు విద్యార్థుల ప్రయోజనాల కోసం కేంద్రం వేగంగా చర్యలు తీసుకుందని అధికార పక్షం పేర్కొంది. మాజీ విద్యాశాఖ మంత్రి రాజీనామా, నందన్ నీలేకని నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించడం వంటి చర్యలను ప్రస్తావించింది.

## సూపర్ ఎల్ నినో సమయంలో ప్రతి నీటి బొట్టు విలువైనదే....

నీటి వృథాను అరికట్టాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై ఇరువురూ విస్తృతంగా చర్చించారు. నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ సాగు మార్గాలపై దృష్టి సారించాలని పవన్ సూచించారు. రైతుల ఆందోళనను తగ్గించేందుకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల రైతు ప్రయోజనాల కోసం ఏలేరు ప్రాజెక్టు నుంచి వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు మంత్రి నిమ్మల రామానాయుడికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించేందుకు తానే స్వయంగా ఏలేరు ఆయకట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు మంత్రి వివరించారు. కాగా, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని మంత్రి నిమ్మల అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరితగతిన పూర్తి కోలుకుని, మళ్లీ ప్రజాసేవలో మునుపటి కంటే మరింత చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## ఏపీలో ‘సర్’ ముసాయిదా ఓటరు జాబితా విడుదల..
## నియోజకవర్గాల వారీగా వివరాలివీ..



అమరావతి: ఏపీలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ముసాయిదా ఓటరు జాబితా విడుదల అయింది. 3.71 కోట్ల మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారని సీఈవో వివేక్ యాదవ్ తెలిపారు. ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం.. మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో 89.22 శాతం మంది ఫారాలు ఇచ్చారు. 15.22 లక్షల మందిని మృతులుగా గుర్తించారు. 22.30 లక్షల మంది శాశ్వతంగా మారినట్లు లేదా గైర్హాజరైనట్లు నిర్ధరించారు. 7.37 లక్షల మంది పేర్లు రెండు, మూడు చోట్ల నమోదైనట్లు తేల్చారు. ఒకటి కంటే ఎక్కువచోట్ల ఓటు ఉన్నవారి పేరు ఒకే చోట కొనసాగించారు. నిజమైన ఓటర్లు ఫారం-6తో మళ్లీ నమోదు చేసుకునే అవకాశముంది. జులై 31 నుంచి ఆగస్ట్ 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి.. అక్టోబర్ 3న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. నోటీసు, విచారణ లేకుండా ఏ ఓటరు పేరునూ తొలగించబోమని అధికారులు తెలిపారు. అర్హులైన ఎవరూ ఓటు హక్కుకు దూరం కాకూడదనే నిర్ణయానికి ఈసీ కట్టుబడి ఉందని సీఈవో తెలిపారు. అనర్హులు చేరకుండా పారదర్శక ప్రక్రియకు కట్టుబడి ఉన్నామన్నారు.

## టేకాఫ్‌కు ఉత్తరాంధ్ర సిద్ధం..
## మోదీజీ మీ రాకకోసం ఎదురుచూస్తున్నాం





అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. దీన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. “నేడు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నాం. ఇది దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి” అని తెలిపారు. ప్రధాని పోస్ట్‌ను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. “ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. మోదీజీ.. మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం” అని సీఎం పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని.. పెట్టుబడులు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

## రేషన్ కార్డుదారులకు ఊరట..
## ఈ-కేవైసీ గడువు పెంపు

హైదరాబాద్: రేషన్ కార్డుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఈ-కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఇచ్చిన గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. వివిధ కారణాలతో ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయలేకపోయిన వారికి ఇది పెద్ద ఊరటగా మారింది. మొదట ఈ వెసులుబాటును జీహెచ్ఎంసీ పరిధిలోని లబ్ధిదారులకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఇతర జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ‘స్మార్ట్’ ప్రక్రియ, పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే గడువు పెంచినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రేషన్ కార్డుదారులకు మరో శుభవార్త కూడా ఉంది. ఈ-కేవైసీ పూర్తయిందా లేదా అన్న దానితో సంబంధం లేకుండా శనివారం నుంచి మూడు నెలల బియ్యం, ఇతర రేషన్ సరకులను ఒకేసారి పంపిణీ చేయనున్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని వారు ఆగస్టు 31లోపు సమీప రేషన్ దుకాణంలో ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

## భోగాపురం నుంచి రూ.17,900 కోట్లప్రాజెక్టులకు శ్రీకారం

విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం ప్రధాని షెడ్యూల్ లో కీలకంగా నిలవనుంది. మోదీ పర్యటనకు సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) విడుదల చేసింది. ఈ పర్యటన ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక ప్రగతికి గణనీయమైన ఊపునిస్తుందని భావిస్తున్నారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 1న ఉదయం 10:45 గంటలకు ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ ఆయనకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతం పలుకుతారు. ఉదయం 10:58 గంటలకు ప్రధాని టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి, అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులతో కలిసి విమానాశ్రయంలోని సౌకర్యాలను పరిశీలిస్తారు. ఆ తర్వాత, ప్రధాని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓపెన్-టాప్ వాహనంలో బహిరంగ సభా ప్రాంగణానికి బయలుదేరుతారు. మార్గమధ్యలో 13,500 మందికి పైగా గిరిజన మహిళలు, విద్యార్థులు సంప్రదాయ ‘థింసా’ నృత్యంతో ఆయనకు ఘన స్వాగతం పలకనున్నారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:55 గంటల వరకు ప్రధాని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:10 గంటలకు కర్ణాటక పర్యటనకు పయనమవుతారు.

రికార్డు సమయంలో నిర్మాణం.. అంతర్జాతీయ ప్రమాణాలు

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం పద్ధతిలో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. దేశంలోనే అత్యంత వేగంగా పూర్తయిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల్లో ఒకటిగా ఇది నిలిచింది. నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఇప్పటికే ఈ విమానాశ్రయానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు భద్రత, అగ్నిమాపక, పర్యావరణ అనుమతులు లభించాయి. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యంతో టెర్మినల్‌ను నిర్మించారు. భవిష్యత్తులో ఈ సామర్థ్యాన్ని 4 కోట్ల మందికి పెంచేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. మొత్తం 2,703 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్టులో 2,203 ఎకరాల్లో విమానాశ్రయం, మిగిలిన ప్రాంతంలో ఏవియేషన్ హబ్, ఏవియేషన్ యూనివర్సిటీ, ఎడ్యుసిటీ, వాణిజ్య, నివాస సముదాయాలు ఏర్పాటు చేయనున్నారు.

విమానాశ్రయం ప్రత్యేకతలు

ఈ విమానాశ్రయంలో 3,800 మీటర్ల పొడవైన ‘కోడ్-జు’ రన్‌వేను నిర్మించారు. దీనివల్ల బోయింగ్ 777, 787 డ్రీమ్‌లైనర్, ఎయిర్‌బస్ ఞ330, ఞ340 వంటి భారీ విమానాలు కూడా సులభంగా రాకపోకలు సాగించవచ్చు. అత్యాధునిక ఎయిర్‌ఫీల్డ్ లైటింగ్, నావిగేషన్ వ్యవస్థలు, స్వీయ-బ్యాగేజ్ డ్రాప్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక టెక్నాలజీతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. ఉత్తరాంధ్ర ఎగుమతుల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏటా 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కార్గో టెర్మినల్‌ను నిర్మించారు. ఫార్మా, సముద్ర ఉత్పత్తుల వంటి వాటి రవాణా కోసం ప్రత్యేక కోల్డ్-చైన్ సౌకర్యాలు కూడా ఉన్నాయి. విశాఖపట్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్లతో అనుసంధానం కావడం ద్వారా భోగాపురం తూర్పు తీరంలో కీలకమైన ఎయిర్ కార్గో, లాజిస్టిక్స్ హబ్‌గా మారనుంది. పర్యావరణ హితంగా ఉండేలా ‘లీడ్ ప్లాటినం’ ప్రమాణాలతో, 30 శాతం నీటి అవసరాలను రీసైకిల్ చేసిన నీటితో తీర్చేలా దీన్ని తీర్చిదిద్దారు. సముద్ర జీవి ‘ఎగిరే చేప’ ఆకారంలో టెర్మినల్ భవనాన్ని, పైకప్పులో ‘రంగవల్లి’ డిజైన్లను పొందుపరిచి స్థానిక సంస్కృతికి పెద్దపీట వేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూసేకరణ, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల కోసం రూ.1,583 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంతో పాటు పొరుగు రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుంది. పర్యాటకం, లాజిస్టిక్స్, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ, తయారీ రంగాల్లో కొత్త అవకాశాలకు ఇది ఊతమిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

సెమీకండక్టర్, విద్యుత్ ప్రాజెక్టులు

రాష్ట్ర పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగుగా, విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్‌లోని తొలి సెమీకండక్టర్ తయారీ యూనిట్‌కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. రూ.460 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా ఏటా 96 మిలియన్ల చిప్‌లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితో పాటు, విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన పలు ప్రాజెక్టులకు కూడా మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రూ.5,550 కోట్లతో కర్నూలు-×ఎ పునరుత్పాదక ఇంధన జోన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌కు శంకుస్థాపన చేస్తారు. అలాగే, కర్నూలు, అనంతపురం సోలార్-విండ్ ఎనర్జీ జోన్‌లకు సంబంధించిన రూ.3,550 కోట్లు, రూ.820 కోట్ల విలువైన విద్యుత్ ప్రసార ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

జాతీయ రహదారులకు శంకుస్థాపన

రాష్ట్రంలో రోడ్డు మార్గాల అనుసంధానతను మెరుగుపరిచేందుకు సుమారు రూ.1,880 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల విజయవాడలో ట్రాఫిక్ భారం తగ్గడంతో పాటు, విశాఖపట్నం-హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం కూడా గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు తెలిపారు.

### మైసూరులో వివేక స్మారక ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకుని, ప్రధాని మోదీ మధ్యాహ్నం కర్ణాటకలోని మైసూరు చేరుకుంటారు. అక్కడ శ్రీ రామకృష్ణ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ‘స్వామి వివేకానంద కల్చరల్ యూత్ సెంటర్ - వివేక స్మారక’ను ప్రారంభిస్తారు. 1892లో స్వామి వివేకానంద మైసూరును సందర్శించి, ఇక్కడి మహారాజా శ్రీ చామరాజేంద్ర వడియార్-ఠ అందించిన సహకారంతోనే చికాగో సర్వమత సమ్మేళనానికి వెళ్లారు. ఆ చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఈ స్మారకాన్ని నిర్మించారు. 81,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ కేంద్రంలో 4-డీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, యాంఫీ థియేటర్, గ్రంథాలయం, ధ్యాన మందిరం వంటి సదుపాయాలు ఉన్నాయి. యువతలో విలువ ఆధారిత విద్య, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఈ కేంద్రం ముఖ్య లక్ష్యం.

## మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు

ఇప్పటి వరకు దేశంపై ఉన్న అప్పు రూ.201 లక్షల కోట్లు అని పేర్కొన్నారు. కొందరు చిన్న చిన్న సంఘటనలు చూపి గొప్ప గొప్ప విజయాలుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆనాడు ఎన్నో యుద్ధాలను ఎదుర్కొని భారత్‌ను సార్వభౌమ దేశంగా మార్చిన వారి గురించి తక్కువ చేసి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.

పనితీరు కనబరిచినందుకు రాజీనామా చేయాలా?

‘విద్యాశాఖ మంత్రిగా రేవంత్‌రెడ్డి వైదొలగాలని కొందరు మాట్లాడుతున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచినందుకు విద్యాశాఖకు రాజీనామా చేయాలా? నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నందుకా? టీచర్ల నియామకం, పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకా? ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చినందుకా? విద్యార్థులకు నైపుణ్యం అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినందుకా? ప్రపంచంలోనే సక్సెస్ అయిన కార్పొరేట్ సంస్థల యజమానులను స్కిల్స్ వర్సిటీ బోర్డు సభ్యులుగా నియమించినందుకా’ అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫిన్‌లాండ్, జర్మనీలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయులతో ముఖాముఖి సందర్భంగా గురువారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2034 వరకు ప్రజా ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తానే ముఖ్యమంత్రిగా ఉంటానని పునరుద్ఘాటించారు. 80 వేల పుస్తకాలు చదివి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూళేశ్వరం అయిందని ఎద్దేవా చేశారు.

మొదటి తారీఖునే జీతాలు

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు అందుతున్నాయని సీఎం రేవంత్ అన్నారు. ‘ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తెచ్చాం . విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందిస్తున్నాం . పిల్లలు తల్లిదండ్రులకు స్ట్రెస్ బస్టర్స్ం. అందుకే డే స్కాలర్ విద్యార్థులకు కూడా బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందిస్తున్నాం . సమాజంలో మానవ సంబంధాలు విచ?ఛన్నమైతే ఏ కుటుంబం, ఏ దేశం నిలబడదు. తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల దగ్గరే పిల్లలు ఎక్కువ సమయం ఉంటారు. తల్లిదండ్రులకు ఎంత బాధ్యత ఉంటుందో ఉపాధ్యాయులకూ అంతే బాధ్యత ఉంది . విద్యార్థుల కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇక నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లతో సమానంగా ఏటా 10--15 మంది టీచర్లను విదేశాలకు పంపి చదువుకునేందుకు అవకాశం కల్పిద్దాం. ఓట్లు, రాజకీయం కోసం నేను పనులు చేయడం లేదు. నాణ్యమైన విద్యను అందించాలనే బాధ్యతతో పనిచేసుకుంటూ వెళ్తున్నా. నా సంకల్పాన్ని మీరు ముందుకు తీసుకెళ్లేందుకు ఇక్కడి నుంచే దీక్ష తీసుకుని బయలుదేరండి’ అని ఉపాధ్యాయులకు చెప్పారు.

విద్యార్థుల సమస్యలపై కొట్లాడండి

‘ఇంగ్లిష్ ఒక్కటే ముఖ్యమనుకుంటే చైనా ప్రపంచాన్ని ఎలా శాసిస్తోంది? 25 ఏళ్లు అమెరికా వైపు చూశాం.ం ఇప్పుడు ఫోకస్ పెట్టాల్సింది జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి దేశాలపై . ఆ దేశాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి . ప్రపంచ దేశాలు మనవైపు చూసేలా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దుదాం . ఉపాధ్యాయ సంఘాలు మీ సమస్యలపై కాదు.. విద్యార్థుల సమస్యలపై కొట్లాడాలి. ఐదేళ్లు సమాజం కోసం, తరతరాల భవిష్యత్‌ను మార్చేందుకు ప్రతిజ్ఞ పూనండి . నాణ్యమైన విద్య అందించేందుకు ఇంకా ఏం చేయాలో మీరే సూచించండి . వచ్చే విద్యా సంవత్సరానికి ఏం చేస్తే బాగుంటుందో డిసెంబరులోగా నివేదిక ఇవ్వండి . ప్రతీ మండలాన్ని ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ప్రణాళిక సిద్ధం చేయండి ’ అని సీఎం చెప్పారు.

ఒక్కో విద్యారథపై రూ.1.08 లక్షలు

‘ప్రతీ పేదవాడికి విద్యతోపాటు వారిని ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దాలి. నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందిచడమే లక్ష్యంగా పనిచేయాలి . ఏ ఆస్తులు లేకపోయినా చదువుకొని ఉద్యోగాలు సాధించిన వారు ప్రపంచంతో పోటీ పడుతున్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచడం, పేదలకు పంచడమే మా ప్రభుత్వ లక్ష్యం . ఒక్కో విద్యారి?థపై ప్రభుత్వం రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తోంది . ప్రైవేటు స్కూల్ పిల్లలకు వారి తల్లిదండ్రులు చేస్తున్న ఖర్చు దాదాపు రూ.50 వేలు. ప్రభుత్వం ఎంతో వెచ్చిస్తున్నా తల్లిదండ్రులు ప్రైవేటు బడులకు ఎందుకు ప్రాధాన్యతనిస్తున్నారో ఒకసారి ఆలోచించాలి ’ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సాగర్ డ్యామ్ ప్రాంతానికి విద్యుత్ సరఫరా నిలిపివేత

**రూ.33కోట్ల విద్యుత్ బకాయిల కారణంగా**

**విజయపురి సౌత్‌లోని క్వార్టర్స్, నివాస గృహాలు, వర్క్‌షాపులకు పవర్ కట్**



విజయపురి సౌత్, జూలై 31 (నేటి శుభోదయ) పల్నాడు జిల్లా: సాగర్ డ్యామ్ పరిధిలోని విజయపురి సౌత్ ప్రాంతానికి ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సాగర్ డ్యామ్ ఏరియాకు చెందిన క్వార్టర్స్, నివాస గృహాలు, వర్క్‌షాపులు సహా పలు కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అధికారుల సమాచారం ప్రకారం, సాగర్ డ్యామ్ పరిధిలోని ఏపీ ట్రాన్స్‌కోకు సుమారు రూ.33కోట్ల మేర విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. పలుమార్లు బకాయిలు చెల్లించాలని నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు సమాచారం.విద్యుత్ నిలిపివేతతో డ్యామ్ పరిధిలోని నివాసితులు, ఉద్యోగులు, సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. బకాయిల చెల్లింపులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

# కారంపూడి సర్కిల్ సీఐగా ఆవుల భాస్కర్ బాధ్యతల స్వీకరణ

**గురజాల సీఐగా సేవలందించిన ఆవుల భాస్కర్‌కు కారంపూడి సర్కిల్ బాధ్యతలు**




కారంపూడి, నేటి శుభోదయ జూలై 31 పలనాడు జిల్లా :పల్నాడు జిల్లా కారంపూడి సర్కిల్ నూతన సీఐగా ఆవుల భాస్కర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గురజాల సీఐగా విధులు నిర్వహించిన ఆయన, ప్రస్తుతం కారంపూడి సర్కిల్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.పోలీసు శాఖలో క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో ఆయనకు మంచి అనుభవం ఉంది. చట్టం, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కారంపూడి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని సీఐ ఆవుల భాస్కర్ పేర్కొన్నారు.

# ఎల్ నినోను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలు మేలు

**వ్యవసాయాధికారులు**



యాడికి జూలై 31 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించే పద్ధతులపై యాడికి మండలంలోని రైతు సేవా కేంద్రంలో ఆత్మ సౌజన్యంతో జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఆత్మ), ఏడీఏ (డీఆర్‌సీ) శ్రీమతి విద్యావతి, గుత్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట్రాముడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యావతి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు తక్కువ కాలపరిమితి కలిగిన ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. పంట బెట్టను తట్టుకునేందుకు లీటరు నీటికి రెండు గ్రాముల యూరియా కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఏడీఏ వెంకట్రాముడు మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేయించుకుని, పంట బీమా సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.డాక్టర్ కే. మాధవి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల భవిష్యత్తులో పశుగ్రాసం కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, పశువులు, గొర్రెల పెంపకందారులు ముందస్తుగా పశుగ్రాసాన్ని



సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సాంకేతిక వ్యవసాయ అధికారులు లక్ష్మీనరసింహం, రుమాన, రెడ్డిపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ చందన, ఆత్మ బీటీఎం లావణ్యతో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# "ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తాడేపల్లిగూడెం వైసీపీ ఇన్చార్జి వడ్డీ రఘురామ నాయుడు"



పెంటపాడు జూలై 31 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) పెంటపాడు 11వ వార్డు కూనాగరపేటకు చెందిన వైసీపీ సీనియర్ కార్యకర్త ఉండ్రాజవరపు గోపి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో రెండు సంవత్సరాలుగా మంచాన బారిన పడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురామనాయుడు గతంలో గోపి ఇంటికి వచ్చి పరామర్శించి 10,000/- (పదివేల రూపాయలు) వైద్యపరంగా మందుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం మరల శుక్రవారం ఆయన మందులు నిమిత్తం 6000/-(ఆరు వేల రూపాయలు) పంపించారు. శుక్రవారం గోపి కుటుంబ సభ్యులను పెంటపాడు వైసిపి నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం వడ్డీ రఘురామ నాయుడు పంపించిన6000/-(ఆరు వేల రూపాయలు) నగదును పెంటపాడు గ్రామమాజీ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాదరెడ్డి చేతులు మీదుగా గోపి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రఘురామనాయుడుని అభినందించారు. ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడం ధైర్యం చెప్పి నేనున్నానని చెప్పడం చాలా ఆనందదాయకమని అటువంటి నాయకులు వెంట మనమందరము కలసి వెన్నంటి ఉండాలని రాబోయే రోజులలో ఆయనకు పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బర్ల జయరాంబాబు, కొవ్వూరు విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ మాజీ డైరెక్టర్ కర్రి వరహారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మారంపూడి ఏసుదాసు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కర్రీ పృథ్వీ కుమార్ రెడ్డి, కర్రి శివారెడ్డి, చదలవాడ శ్రీనివాస్, తానేటి కుమార్ రాజా, దూలపల్లి నేతిబాబు తదితరులు పాల్గొన్నారు.

# "పేదల వైద్యం కోసం భారీగా నిధులు ఇస్తున్నాం

**ప్రభుత్వం చేస్తున్న మంచిని**

**నలుగురికీచెప్పండి ఎమ్మెల్యే బొలిశెట్టి"**



తాడేపల్లిగూడెం, జూలై 31 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: పేదల వైద్యం కోసం కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా నిధులు కేటాయించిందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్అన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి నలుగురికీ చెప్పాలని లబ్ధిదారులను కోరారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రచారం చేయడంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొలిశెట్టి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ76 మందికి రూ.17,98,640ల విలువైన చెక్కులు, ఎల్ ఓ సి ద్వారా 10 మందికి రూ. 22,61,708లు మొత్తం 86మందికి రూ.49,60,348/-లు పంపిణీ చేశామని తెలిపారు.గత రెండేళ్లలో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేశామని అన్నారు.రెండేళ్లలో మొత్తం 1075 మందికి,రూ.6,74,60,417 లు అందజేశామని తెలిపారు. ప్రజలు తనపై అపారమైన విశ్వాసంతో భారీ మెజారిటీ తో గెలిపించారని, అందుకు అనుగుణంగా నిరంతరం ప్రజాసేవలో ఉంటానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల సమర్థవంతమైన నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. పేదలకు వైద్య సహాయం, రైతులకు పెట్టుబడి సాయం, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ధాన్యం సొమ్ము అందక అనేక కష్టాలు పడ్డారని అన్నారు. ప్రస్తుతం 24 నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ములు జమ అవుతున్నాయని చెప్పారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, రహదారుల అభివృద్ధి వంటి కీలక పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు.జగన్ కు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు,అభివృద్ధి కనిపించడం లేదని, తప్పుడు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ కార్యాలయంలో ప్రతిరోజూ పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు వీలైనంత మేలు చేయటమే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ నిజాయితీపరుడు, దానశీలి బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా ఉండటం ఈ ప్రాంత అదృష్టమని ఆయన అన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, పెంటపాడు మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి, పాలూరివెంకటేశ్వరరావు, పుల్లా బాబి, గంటా సుబ్రహ్మణ్యం, చాపల రమేష్, వీర్ల కృష్ణ, ఎర్రంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రౌడీయిజాన్ని క్షమించను..!

**దోషులను కఠినంగా శిక్షించాలి..!**

**ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..**



మాచర్ల ( విజయపురిసౌత్ ): ఆర్ సి ఇన్చార్జి జూలై 31 ;నేటి శుభోదయ :కూటమి ప్రభుత్వంలో వైసీపీ రౌడీయిజాన్ని క్షమించే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని విజయపురిసౌత్ లోని దేశవరపుతండాలో వైసీపీ హయంలో జరిగిన డ్వాక్రా మోసాన్ని ప్రశ్నించిన టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 9 మంది గాయపడగా.., ఇరువురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. , మరికొందర్ని స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు చికిత్స తీసుకుంటున్నారని తెలుసుకుని, బాధితులను శుక్రవారం ఎమ్మెల్యే పరామర్శించారు. అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., మహిళ పొదుపు సంఘాల ద్వారా గ్రూపులోని సభ్యులకు తెలియకుండా కోటి రూపాయలకు పైగా రుణాలు ఫ్రాడ్ చేసి తీసుకున్నారని విచారణ తెలగా.., బాధిత మహిళల్లో టీడీపీ సానుభూతిపరులు వారిని నిలదీయగా.., పాశవికంగా దాడికి పాల్పడ్డారని చెప్పుకొచ్చారు. వైసీపీ దొంగల్ని ప్రశ్నించారనే నేపంతో కక్ష కట్టి దాడికి వడికట్టారని, ఇది సరైనా విధానం కాదని తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రెండు దశాబ్దాలుగా సాగిస్తున్న గూండాయిజానికి రోజులు చెల్లాయని.., టీడీపీ కార్యకర్తలపై అన్యాయంగా దాడికి పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

### ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు ..



స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రి నందు ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలను సూపరింటెండెంట్ మహేష్ ను అడిగి తెలుసుకున్నారు. జనరల్ మెడిసన్, ఫిజిషియన్, జనరల్ సర్జన్ వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఎంఎన్వో పోస్టులు ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.., స్పందించిన ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సిబ్బందిని కేటాయించాలని ఉన్నతాధికారును కోరారు. అలానే ఏపీఎంఐడీసీ ద్వారా పెండింగ్ లో వర్క్, రావాల్సిన నిధులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, బోయ గోపిరెడ్డి, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, బొబ్బిలి చంద్రశేఖర్, రాహుల్, సత్యబాబు, సిహెచ్ అప్పలరాజు, షేక్ మస్తాన్, గంట ధనుంజయరావు, నరసింహులు, దేవుడు, రావుల శ్రీను, పవన్, బన్ను, రాజేష్, పండు, కోదండం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు"



పెంటపాడు జూలై 31 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త గోకా వెంకటేశ్వరరావు తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని తాడేపల్లిగూడెం వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురామ నాయుడు వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఆ కుటుంబానికి 10,000/- (పదివేల రూపాయలు) ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురామ నాయుడు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని నన్ను నమ్ముకున్న వారికి అండగా ఉంటానని కార్యకర్త కుటుంబానికి అండగా ఉండటం తన బాధ్యతని ఆయన అన్నారు. కార్యకర్తలు కష్టకాలం ఉన్నప్పుడు వారి కుటుంబాలకు వెళ్లి పరామర్శిస్తే వారికి కొండంత ధైర్యం వస్తుందని ఆ భరోసాతో అనారోగ్యం బారినపడిన ఆయా కుటుంబాలకు వెళ్లి పరామర్శిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు గొర్రెల శ్రీనివాస్, పెంటపాడు వైసిపిగ్రామ పార్టీ అధ్యక్షులు బర్ల జయ రాంబాబు, బండారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరద నిర్వహణపై అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

**: జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**



చింతూరు, నేటి శుభోదయ ::: శబరి--గోదావరి నదుల్లో నీటి మట్టాలు పెరుగుతున్న నేపథ్యంలో చింతూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని శాఖలు ముందస్తు చర్యలతో పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం క్షేత్ర స్థాయిలో గోదావరి వరదలు హెచ్చరిక నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలు, ఏర్పాట్ల ను ప్రత్యక్షంగా పరిశీలించారు.2026 ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రకారం శాఖల వారీగా బాధ్యతలను స్పష్టంగా కేటాయించినట్లు , అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేయాలనీ తెలిపారు.రెవెన్యూ శాఖను వరద నిర్వహణకు నోడల్ శాఖగా నియమించి, 24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రమాదగ్రస్త గ్రామాల గుర్తింపు, ప్రజల తరలింపు, రిలీఫ్ షెల్టర్ల ఏర్పాటు, త్రాగునీరు, ఆహారం, నిత్యావసరాల సరఫరా వంటి అంశాలను ప్రాధాన్యతగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పోలీసు, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖలు రక్షణ చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైఫ్ జాకెట్లు, బోట్లు, రాపిడ్ రెస్క్యూ టీములు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎటువంటి మానవ, పశు సంపద నష్టం వాటిల్లకుండా పూర్తి స్థాయిలో అప్రమత్తం వ్యవహరించాలన్నారు.వైద్య, ఆరోగ్య శాఖ గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగుల జాబితాలు సిద్ధం చేసి మొబైల్ వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఐ సి డి ఎస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ గోదావరి నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి మొదటి, రెండో, మూడో హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచరం అందించాలని తెలిపారు.ఆర్ అండ్ బి శాఖ బలహీన వంతెనలు, రహదారులను తనిఖీ చేసి జేసీబీ లు, రోడ్ క్లియరెన్స్ యంత్రాలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. విద్యుత్ శాఖ రిలీఫ్ క్యాంపులు, ఆసుపత్రులకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా జనరేటర్ లు సిద్ధం చేయాలన్నారు.గ్రామీణ జల సరఫరా, సివిల్ సప్లైస్, పంచాయతీ రాజ్, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలు తమ తమ బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక హెచ్చరికలను మాత్రమే పాటించాలని, అవసరమైతే స్థానిక అధికారులు, గ్రామ సచివాలయాలు. కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ కోరారు.




# పోషకాహారం లోపం జరిగితే సహించను..! సాగర్ గురుకులంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు..!



మాచర్ల( విజయపురిసౌత్ ): ఆర్ సి ఇన్చార్జి జూలై 31 ;నేటి శుభోదయ:ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం లోపం తలెత్తితే నిర్లక్ష్యం వహిస్తే సహించను అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా పాఠశాలలోని ఉపాధ్యాయులు విధుల రిజిస్టర్ ను తనిఖీ చేసి.., విధులకు గైహాజరైన వారి వివరాలను వైస్ ప్రిన్సిపల్ జరీనా బేగంను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలోని వసతి గృహాన్ని పరిశీలించారు. అక్కడున్న వంటశాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసి.., సాంబర్, బంగాళాదుంప కూరల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మెను ప్రకారం విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని వార్డెన్ లక్ష్మీకి సూచించారు. ఈ సారి మళ్లీ వచ్చే సరికి అన్నీ మారాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కూటమి పార్టీల శ్రేణులు, అధికారులు ఉన్నారు.

# అన్నీవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జూలై 31; నేటి శుభోదయ :అన్నీవర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని 10,11,19,22 వార్డుల నందు కూటమి పార్టీల శ్రేణులు తలపెట్టిన ఇంటింటికీ తెలుగుదేశం.. ప్రతి ఇంటికి జూలకంటి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా వార్డులోని మహిళలు హారతులు పట్టగా.., ప్రజలు, శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ప్రతి ఇంటికీ తిరిగి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో, నియోజకవర్గంలో సాధించిన ప్రగతి వివరాల కర పత్రాలను అందించుకుంటూ ప్రచారంలో ముందుకు సాగారు. వార్డులో జరిగిన అభివృద్ధిని, పంచిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలానే స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించవల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, హౌసింగ్ ఏఈ మరియదాసు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవ రెడ్డి, కజ్జం సైదయ్య, మంజుల వెంకటేశ్వర్లు, వజ్రం నాయక్, బండ్ల బ్రహ్మం, రెడ్యా నాయక్, శాంతి, దుర్గా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ ఫర్ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ..



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జులై 31;నేటి శుభోదయ : మాచర్ల పట్టణములోని జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో సంస్థ దత్తత చేసుకున్న 20 మంది విద్యార్థిని విద్యార్థులకు 12 వేల రూపాయల విలువైన స్టడీ మెటీరియల్ బిగ్ హెల్ప్ సంస్థ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర బాబు చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ జూపల్లి గంగాధర్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం శ్రీ ఏ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిగ్ హెల్ప్ సంస్థ చైర్మన్ శ్రీ ఎస్ కే చాంద్ పాషా గారు తమ పాఠశాలలను దత్తత తీసుకొని చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీమతి ఎస్.కె ఆయేషా సుల్తానా, శ్రీమతి బాలనాగమ్మ, శ్రీమతి కుముదవల్లి శ్రీమతి కమలమ్మ, శ్రీమతి అంజమ్మ శ్రీమతి శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టినందుకు కృతజ్ఞతలు

**సాగిరాజు ఉదయభాస్కరరాజు**



గుడివాడ, జులై 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ స్టేడియం గా నామకరణం చేయటం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వారి మంత్రి వర్గానికి కేంద్రమంత్రి చెందిన రామ్మోహన్ నాయుడుకి అల్లూరి సీతారామరాజు స్మారక కమిటీ చైర్మన్ సాగిరాజు ఉదయభాస్కరరాజు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం గతంలోనే అల్లూరికి సంబంధించి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం ద్వారా చేయడం ఒక భాగమైతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్లూరి అభిమానులందరినీ అలరించేలావిజయనగరం జిల్లాలోని భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు పెట్టడం ఆదివాసీ, గిరిపుత్రులను ప్రపంచ దేశాలలో కీర్తింపబడినట్టేనని సాగిరాజు తెలిపారు.

## "అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**పెద తాడేపల్లి సొసైటీ అధ్యక్షుడు పరిమి వెంకటకృష్ణ"**



తాడేపల్లిగూడెం రూరల్ జూలై 31: (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని పెద తాడేపల్లి సొసైటీ త్రీ మెన్ కమిటీ అధ్యక్షుడు పరిమి వెంకటకృష్ణ(సురేష్) పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెద తాడేపల్లి లో కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికి కార్యక్రమం తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద తాడేపల్లి మాజీ సర్పంచ్ పోతుల అన్నవరం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల అరాచకం పాలనను అధిగమించి రాష్ట్రంలో అభివృద్ధి దూసుకుపోతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల ఎంతో ఆనందంగా ఉన్నారని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ అత్తింటి సోమశేఖర్ మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## స్థాయి పెరిగినా మూలాలు మరవకూడదు..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల ( విజయపూరిసౌత్ ): ఆర్ సి ఇన్చార్జి జూలై 31; నేటి శుభోదయ :మనిషి స్థాయి పెరిగినా వచ్చిన మూలాలను మరవకూడదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఏపీఆర్డీసీ ప్రిన్సిపల్ గుత్తికొండ వెంకటరామిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ప్రభుత్వ విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు ఉండదని చెప్పారు. నిరాడబరంగా వెంకటరామిరెడ్డి విధులు సాఫీగా సాగాయని, ఇకమీదట కూడా ఆనందకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వెంకటరామిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, బోయ గోపిరెడ్డి, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, బొబ్బిలి చంద్రశేఖర్, రాహుల్, సత్యబాబు, సిహెచ్ అప్పలరాజు, షేక్ మస్తాన్, గంట ధనుంజయరావు, నరసింహులు, దేవుడు, రావుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో 33 కుటుంబాలకు రూ.19 లక్షల సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..కూటమి హయాంలో గుడివాడలో 7 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పంపిణీ:ఎమ్మెల్యే..--కష్టాల్లో ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు మద్దతుగా నిలవాలి:ఎమ్మెల్యే రాము**



గుడివాడ, జులై 31( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కష్టాల్లో ఉన్న ప్రజలకు సహాయంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గ పరిధిలోని 33 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.19 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. "కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే ఇప్పటివరకు 7 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతేకాదు కోట్లాది రూపాయల ఎల్ఓసిలు కూడా మంజూరు చేయించామని ఎమ్మెల్యే రాము చెప్పారు. అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ ఫైళ్లు పెండింగ్‌లో ఉండేవని, కానీ ఇప్పుడు దరఖాస్తులు వచ్చిన వెంటనే పరిష్కరించి తక్షణ సహాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు.చెక్కులు పంపిణీ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,గుడివాడ, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్,కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పవతి, మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్ ,గుత్తా చంటి, చేకూరు జగన్మోహన్రావు,కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, దేవరపల్లి కోటి,నిరంజన్,పిల్లా సాల్మన్ రాజు, మధుర బోయిన సీతయ్య, వంగపండు ఆదినారాయణ, సయ్యద్ మున్వర్, అందుగుల ఏడుపాదం, దారపు రెడ్డి మనీశ్వరరావు, వేసపోగు ఇమ్మానుయేలు, గూడపాటి ప్రశాంతి, మసుముక్కు వేణు, అడుసుమిల్లి శ్రీనివాస్, పైడిముక్కల వంశీ ,ఉప్పల వెంకటేశ్వరరావు, రెడ్డి షణ్ముఖ, పిల్ల సాల్మన్ రాజు, గొర్ల శ్రీలక్ష్మి, పంచమర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు సాయన రాజేష్, షేక్ నాగూర్ భాష, షేక్ మాహబుబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పాఠశాలలో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలి

**ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి**

**అనంత అరణ్యం కార్యక్రమంలో భాగంగా మొక్కల నాటకం పరిశీలన -- సన్న, చిన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకానికి ముందుకు రావాలని పిలుపు**




కారంపూడి, నేటి శుభోదయ , జూలై 31, పల్నాడు జిల్లా :పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి పాఠశాలలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని పల్నాడు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి అన్నారు. శుక్రవారం అనంత అరణ్యం కార్యక్రమంలో భాగంగా కారంపూడి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో చేపట్టిన మొక్కల నాటకం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూగర్భ జలాల పరిరక్షణ కోసం వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.




ఇందుకోసం ఐదు పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు.మండలంలోని సన్న, చిన్నకారు రైతులు నిమ్మ, మామిడి, బత్తాయి, సపోటా, మునగ, డ్రాగన్ ఫ్రూట్, పూల తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ పంటలకు ప్రభుత్వం ఉచితంగా మొక్కలు అందజేస్తోందని, ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పండ్ల తోటల పెంపకానికి అర్హులైన రైతులకు నెలకు రూ.2,000 ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో కట్ట నాగేశ్వరరావు, టీఏ రేఖ, అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ నిధులు విడుదల: కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్



ప్రొద్దుటూరు, నేటి శుభోదయ ::: ఎన్టీఆర్ భరోసా భద్రత పింఛన్ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఆగష్టు నెలకు సంబంధించి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో 14, 134 మంది లబ్ధిదారులకు గాను రూ 6 కోట్ల 70 లక్షల ఆరు వేలు విడుదల చేసినట్లు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. సందర్భంగా వార్డు సచివాలయం సిబ్బందికీ టెలీకాన్ఫెరెన్స్ ఆదేశాలు జారీ చేస్తూ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ నగదు ఇవ్వాలని, వారితో గౌరవంగా మాట్లాడాలని, లబ్ధిదారుల నుండి ఎటువంటి లబ్ధి ఆశించకుండా పింఛన్ పంపిణి చెయ్యలని సూచించారు. తాను కూడా ప్రతీ వార్డులో తిరుగుతూ పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తానని కమీషనర్ అన్నారు.

## రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**



అనంత పురం బ్యూరో జూలై 31 నేటి శుభోదయ :అనంతపురం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో అనంతపురం ఎమ్మెల్యే, మార్కెట్ యార్డ్ గౌరవ అధ్యక్షుడు దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి, సెక్రటరీ గోవింద్, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:మార్కెట్ యార్డు 2026 మార్చి నుండి జూన్ నెలల వరకు ఆదాయం--వ్యయం వివరాలను పరిశీలించి ఆమోదించారు.ఏప్రిల్--2024 నుండి డిసెంబర్--2024 వరకు చెల్లించాల్సిన 25% సీ ఎం ఎఫ్ వాటా రూ.95,18,082/-ను సంబంధిత శాఖలకు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నారు.జనవరి--2026 ,ఫిబ్రవరి--2026 నెలలకు సంబంధించిన 20% పెన్షన్ కాంట్రిబ్యూషన్ రూ.12,67,843/-ను సి ఎఫ్ ఎం ఎస్ద్వారా చెల్లించేందుకు ఆమోదం తెలిపారు.మార్కెట్ యార్డులో కొత్త కాటిల్ షెడ్ నిర్మాణం కోసం అంచనాలు సిద్ధం చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మార్కెటింగ్), అనంతపురంకు సూచించారు.మార్కెట్ యార్డులో సిమెంట్ కాంక్రీట్ సి.సి రోడ్ల నిర్మాణం కోసం అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మార్కెట్ యార్డు అభివృద్ధి, రైతులు వ్యాపారులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో గౌరవ ఎమ్మెల్యే మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బల్లా పల్లవి , వైస్ చైర్మన్ , డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.



## ఆగస్టు చివరి వారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

**- ఆధార్ ఒక్కటే కాదు, నివాస ధృవీకరణకు పలు పత్రాలు చెల్లుబాటు**

**- ఇల్లు రాకపోతే రూ 10 వేల ఈఎండీ వంద శాతం తిరిగి చెల్లింపు**

**- దరఖాస్తులకు ఆగస్టు 10 చివరి తేదీ**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ టవర్స్ పథకం కింద తొలి విడత గృహ నిర్మాణ పనులను ఆగస్టు చివరి వారంలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.శుక్రవారం సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన మంత్రి గారు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, అది పూర్తికాగానే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.హైదరాబాద్ నగరంలోని క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 8 వేల ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఈ 16 నియోజకవర్గాలతో పాటు మరో నాలుగు నియోజకవర్గాల్లో కూడా స్థలాల గుర్తింపు పూర్తయిందని, దశలవారీగా మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణాన్ని విస్తరిస్తామని చెప్పారు.పేద కుటుంబాలు కూడా హైదరాబాద్‌లోని అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన జీవితం గడపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వస్తే కొన్ని రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేసినప్పటికీ ప్రజలు వాటిని నమ్మలేదని, ప్రస్తుతం భారీగా వస్తున్న దరఖాస్తులే ఇందిరమ్మ టవర్స్‌పై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.ప్రభుత్వానికి చెందిన వందల కోట్ల రూపాయల విలువైన భూముల్లో టవర్స్ నిర్మించి, ప్రతి లబ్ధిదారునికి 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్‌ను ఉచితంగా వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇళ్ల కేటాయింపు, నిర్మాణం చేపడుతున్నామని, అందువల్ల ఏ నియోజకవర్గానికి చెందిన వారు ఆ నియోజకవర్గంలోనే దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు.దరఖాస్తుదారులు నివాస ధృవీకరణ కోసం ఆధార్ కార్డు మాత్రమే కాకుండా ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ వంటి పత్రాలను కూడా సమర్పించవచ్చని మంత్రి తెలిపారు. దీంతో ప్రజలు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.దరఖాస్తుల గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించే ఆలోచన లేదని, ఆగస్టు 10లోపు తప్పనిసరిగా దరఖాస్తులు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఇంటి కోసం చెల్లించే రూ.10 వేల ఈఎండీ విషయంలో ఎలాంటి అపోహలకు గురికావద్దని, అర్హత లభించని వారికి వంద శాతం మొత్తం తిరిగి చెల్లిస్తామని మరోసారి స్పష్టం చేశారు. యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఈఎండీ చెల్లిస్తే, అదే బ్యాంకు ఖాతాకు నేరుగా రీఫండ్ జమ అవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల విషయంలో పారదర్శకత, బాధ్యతతో ముందుకు సాగుతుందని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు మేలు జరిగేలా, దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తోందన్నారు. ఎవరి పట్లా కక్షపూరిత వైఖరి లేకుండా, సామాన్య ప్రజలు హర్షించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనే ప్రభుత్వం చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## పొంగుతున్న శబరి, సోకులేరు నదులు

**- వి ఆర్ పురం, చింతూరు. మండలాల మధ్య రాకపోకలు బంద్**



చింతూరు, నేటి శుభోదయ ::: గత నాలుగు రోజులు గా కురుస్తున్న వాహనాలకు చింతూరు మండలంలో సోకిలేరు, శబరి, కుయ్ గురువాగు, సీలేరు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. సోకులేరు పొంగి ప్రవహించడంతో నరసింగ పేట, చూటూరు గ్రామాల మధ్య సోకిలేరు బ్రిడ్జి మీద నీరు ప్రవహించడంతో విఆర్ పురం, చింతూరు మండలాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. మండల తాసిల్దార్ అర్జున్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విగ్నేష్, వీఆర్ఓ, రామచంద్రం,మోహన్, తదితరులు సోకిలేరు వద్ద ఒకనాటు ఏర్పాటు చేశారు. రాకపోకలు జరిపే వారికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రమాదకరమైన వాగుల్లో దిగి రాకపోకలు సాగించరాదని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా గోదావరి నది భద్రాచలం వద్ద 48 అడుగులకు చేరింది. దీంతో కూనవరం మండలం మురుమూరు గ్రామం వద్ద రోడ్డు పైకి నీరు చేరడంతో భద్రాచలానికి కూనవరానికి రాకపోకలు స్తంభించిపోయాయి. జిల్లా కలెక్టర్ కే దినేష్ కుమార్ వి ఆర్ పురం మండలం లోని శ్రీరామగిరి, వి ఆర్ పురం, రేఖపల్లి గ్రామాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితి సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.



## గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తం

**-- లోతట్టు ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయాలని**

**పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశం**



భద్రాచలం, నేటి శుభోదయ ::: భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ స్లూయిస్, గోదావరి కరకట్ట, స్నాన ఘాట్లు, వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరిలో వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నందున జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి స్నాన ఘాట్లు, నదీ తీర ప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, ఇతర పర్యాటక ప్రాంతాల్లో గస్తీని మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను గోదావరిలోకి అనుమతించవద్దని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారుల వివరాలను సేకరించి, వరద ఉధృతి తగ్గే వరకు ఎవరూ నదిలో చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న డిడిఆర్ఎఫ్ బృందాలతో నిరంతరం సమన్వయం



కొనసాగిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు ప్రతి పోలీసు వాహనంలో లైఫ్ బోయ్‌లు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర విపత్తు నిర్వహణ పరికరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అత్యవసర సమాచారం, ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంతమైన సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికారులు ఎస్‌డీఆర్ఎఫ్ , డీడీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలి

**జూలై 31 నుంచి ఆగస్టు 30వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ**

**గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్వో మలోల సమీక్ష**



అనంతపురం బ్యూరో జూలై 31 నేటి శుభోదయ :స్వచ్ఛమైన, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని డిఆర్ఓ మలోల పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్ఓ మలోల గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ...జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్-2026) ప్రక్రియను పారదర్శకతతో, రాజకీయ పార్టీల సహకారంతో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. దీంతో జిల్లాలో మొత్తం 17,90,436 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఎస్ఐఆర్, కార్యక్రమంలో భాగంగా మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, గైర్హాజరైన వారు, డూప్లికేట్ నమోదులు తదితర కారణాల ఆధారంగా జిల్లాలో మొత్తం2,48,087 మంది ఓటర్లను ఏఎస్ డిడి కింద తొలగింపునకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ప్రతి



పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, మరణాలు, డూప్లికేట్ నమోదులు తదితర అంశాలపై చర్చించి, సమావేశాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రజల నుంచి జూలై 31 నుంచి ఆగస్టు 30, వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించబడతాయని, వాటిపై సెప్టెంబర్ 28, లోపు విచారణ పూర్తిచేసి, అక్టోబర్ 3,న తుది ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలించి, పేరు పొరపాటున తొలగించబడినా లేదా వివరాల్లో లోపాలు ఉన్నా వెంటనే క్లెయిమ్ దాఖలు చేయాలని సూచించారు. అలాగే మరణించిన వారు లేదా అర్హత లేని వారి పేర్లు జాబితాలో కొనసాగుతున్నట్లయితే సంబంధిత అభ్యంతరాలను తెలపాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితా పీడీఎఫ్ ప్రతులను రాజకీయ పార్టీలకు అందజేయడంతో పాటు అవసరమైన అన్ని వివరాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిటి కనకరాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యునిస్టు ముత్తయ్య - సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



చింతకాని, నేటి శుభోదయ ::: సీపీఐ నాయకులు బస్వాపురం గ్రామానికి చెందిన బుర్ర ముత్తయ్య శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బస్వాపురం చేరుకొని ముత్తయ్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ముత్తయ్య బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ముత్తయ్య కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు, శాఖ కార్యదర్శి నర్సింహారావు, ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు, నాయకులు యాలాద్రి, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్మాత సన్నిధిలో ఆషాఢ సారెతో తరలివస్తున్న మహిళా భక్తులతో కొనసాగుతున్న రద్దీ



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం నుండి అమ్మవారి దర్శనార్థం భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించే చర్యల్లో భాగంగా ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు అంతరాలయ దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. అదేవిధంగా ఈ సమయాలలో వీఐపీ దర్శనాలను కూడా రద్దు చేశారు. దీనివల్ల సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం లభించింది. ఆలయంలో నిర్వహించిన అమ్మవారి సారే /చీరల సమర్పణ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో వి.కే. సీనా నాయక్ నిరంతరం పర్యవేక్షించారు. రద్దీ దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా మొబైల్ వాహనాల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే లైన్లలో వేచి ఉన్న భక్తులందరికీ ఉచిత ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు, అన్నప్రసాద భవనంలో భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈఓ కంట్రోల్ రూమ్ నుండి వైర్లెస్ సెట్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పర్యవేక్షించారు. అధికారులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందించడంతో భక్తుల దర్శనం ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

## "మన డబ్బులు -- మన లెక్కలు" యాప్‌పై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమం




విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-మెప్మా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "మన డబ్బులు -- మన లెక్కలు" మొబైల్ యాప్‌పై స్వయం సహాయక సంఘాల (రాం+) మహిళలకు అవగాహన కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్‌లో కనకమేడల కళ్యాణ మండపంలో అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మెప్మా స్టేట్ మిషన్ కో-ఆర్డినేటర్ జి. వెంకట నారాయణ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు "మన డబ్బులు -- మన లెక్కలు" యాప్‌ను మెప్మా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సంఘాల ఆదాయం, వ్యయం, పొదుపు, రుణాల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభిస్తుందని తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యురాలు యాప్‌ను వినియోగించి డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన అవగాహన ర్యాలీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని డిజిటల్ ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, పారదర్శక లెక్కల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీఓ ఉమామహేశ్వరి, టీఈ శేఖర్, టీఈ నాగేంద్ర, కమ్యూనిటీ ఆర్గనైజర్లు (జూలు), రిసోర్స్ పర్సన్లు (ర్రాలు), స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారిద్దాం




విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-విజయవాడ నగరంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కర్మనగర్, కరెన్సీ నగర్, శ్రీ రామచంద్ర నగర్ ప్రాంతాల్లో బయాలజిస్ట్ సూర్యకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు, ఫాగింగ్, యాంటీ లార్వల్ ఆపరేషన్లు, ఎంఎల్ ఆయిల్ స్ప్రేయింగ్, గాంబూసియా చేపల విడుదల వంటి శాస్త్రీయ చర్యలను నిరంతరం అమలు చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా లార్వా నిర్మూలన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కుటుంబం వారానికి ఒకరోజు డ్రై డేగా పాటించి ఇంటి ఆవరణలో, డాబాపై, పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వాడుకలో లేని బకెట్లు, డ్రమ్‌లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు తదితర పాత్రల్లో నిల్వ ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలని తెలిపారు. కేవలం ఐదు నుంచి ఏడు రోజుల పాటు నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా అభివృద్ధి చెందుతుందని, ప్రతి వారం నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని గణనీయంగా నియంత్రించవచ్చని వివరించారు. మరోవైపు ప్రధాన కాలువల్లో ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో గుర్రపు డెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని తెలిపారు. దీంతో కాలువల్లో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండటంతో పాటు దోమల ఉత్పత్తి తగ్గి, వాటి ద్వారా వ్యాపించే వ్యాధులను సమర్థవంతంగా నియంత్రిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా విభాగం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు ఆధ్వర్యంలో ఎం.జి.రోడ్డులోని ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్‌లో శుక్రవారం ఉదయం ఆకస్మిక అగ్నిమాపక భద్రతా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన పలు అగ్నిమాపక పరికరాలు సక్రమంగా పనిచేయడం లేదని అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు మాట్లాడుతూ, ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగించే వాణిజ్య సముదాయాలు, షోరూములు, షాపింగ్ మాల్స్‌లో అగ్నిమాపక భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండాలని తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలో అగ్నిమాపక పరికరాల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. తనిఖీలలో గుర్తించిన లోపాలను ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి, పని చేయని అగ్నిమాపక పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించి పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని అగ్నిమాపక వ్యవస్థలను నిర్వహించాలని సూచిస్తూ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వీఎంసీ ఫైర్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారులన్నీ పరిశుభ్రంగా ఉండాలి

**- ఇంచార్జ్ కమిషనర్ ఏ రవీంద్రరావు**



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-రహదారులన్నీ పరిశుభ్రంగా ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎ. రవీంద్రరావు అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని బాలాజీనగర్, స్క్రూ బ్రిడ్జి, మధురానగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులు, కాలువలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులు నాణ్యతతో నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం బాపనయ్య నగర్ సాయిబాబా ఆలయం సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, తాగునీటి సదుపాయం, లబ్ధిదారులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మొబైల్ కోర్టులో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానా



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ నగరంలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం సర్కిల్-3 కార్యాలయం, పటమట లో మొబైల్ కోర్టు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, రహదారులపై చెత్తాచెదారం వేయడం, రోడ్లపై పశువులు, పెంపుడు కుక్కలను విచ్చలవిడిగా వదిలేయడం, కాలువల్లో వ్యర్థాలు వేయడం ద్వారా మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించడం, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని గుర్తించారు. ఈ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 21 కేసులు నమోదు చేసి నిందితులను మొబైల్ కోర్టులో జడ్జి టి.ఎ.ఎస్.ఎస్.ఆర్.ఎ. రిషిక్ ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన జడ్జి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించగా, మొత్తం రూ.7,570 జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. రహదారులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, నిబంధనలను పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో కూడా మొబైల్ కోర్టుల ద్వారా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ గోపాల నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, శ్రీనివాస్ మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు కార్యక్రమంలో పాల్గొనినారు.

## కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిపై సర్వత్రా హర్షం

**: గద్దె అనూరాధ**



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డోర్-టు-డోర్ కార్యక్రమం ఘనంగా జరుగుతోందని, ప్రభుత్వం పనితీరు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని, సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయని ప్రజలు చెబుతున్నారని టిడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం 7వ డివిజన్ లో గద్దె అనురాధ డోర్-టు-డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి రెండేళ్ల కూటమి పాలనపై పాంప్లెట్లను అందజేసి, ఈ కాలంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. ప్రజల నుండి ప్రభుత్వ పనితీరుగురించి, సంక్షేమం పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పనితీరుపట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు తమకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని తెలియజేస్తున్నారని చెప్పారు. మహిళలకు ఇటీవలే తల్లికి వందనం పడడం, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, ఒకటవ తేదీనే పింఛన్లు పడడం లాంటివాటి పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలియజేశారు. ఈ ప్రాంతంలో డ్రైనేజి సమస్య ఉందని కొందరు వ్యక్తం చేశారని, సదరు సమస్యను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అనురాధ చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇటు సంక్షేమంతోపాటుగా అటు అభివృద్ధి విషయంలో కూడ చాలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని వివరించారు. సీఎం చంద్రబాబు, ఐ.టి.శాఖ మంత్రి లోకేష్ విదేశాలు పర్యటించి పెద్ద పెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొనివచ్చి, పెద్దఎత్తున ఉపాధి కల్పించి అభివృద్ధి చేస్తున్నారని ఆమె వివరించారు. రాజధాని, పోలవరం నిర్మాణాలు త్వరితగతిన సాగుతున్నాయని తెలియజేశారు. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టడానికి సిద్ధంగా ఉందని అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి గురుప్రసాద్, పడమటి సతీష్ చంద్ర, దయాల శిరీషా గాంధీ, దోమకొండ రవి, నాగమోతు రాజా, కె.శివలక్ష్మి, పెనుగొండ శ్రీనివాస్, రెపాకుల శ్రీనివాస్, పడమట సాయిపవన్, వడ్లమూడి వంశీ, ఏసు బూత్, క్లస్టర్ ఇంఛార్జిలు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కంటి సమస్యలను అశ్రద్ధ చేయవద్దు

**ఉచిత వైద్య శిబారాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే గద్దె**



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-కంటి సమస్యలను ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే చికిత్స చేయించుకోవాలని, ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పులోని 11వ డివిజన్ పటమట రైతుబజార్ సమీపంలో ఉన్న చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శంకర నేత్రాలయ, వీరపనేని పుష్పవతి - వీరపనేని బాలకోటయ్య గార్ల జ్ఞాపకార్థం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే గద్దె ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఆపరేషన్లు సైతం చేసే విధంగా రెండు మొబైల్ వ్యాన్‌లను తీసుకువచ్చి వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మొబైల్ వ్యాన్‌లోనే కాటరాక్ట్ ఆపరేషన్లు సైతం చేస్తారని, ఇంకా మెరుగైన రెటినా వైద్య చికిత్సల కోసం మద్రాస్ తీసుకువెళ్ళి ఉచితంగా వైద్య చికిత్సలు అందచేస్తారని చెప్పారు. సుమారు 3 లక్షల వ్యయం అయ్యే శస్త్రచికిత్సలను సైతం ఈ వైద్య శిబిరంలో ఉచితంగా చేస్తారని చెప్పారు. ఈ నెల 6వ తేది వరకు ఈ వైద్య శిబిరం జరుగుతుందని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వీవీ.రామారావు, వీరపనేని రవీంద్ర, కోనేరు రాజేష్‌లను గద్దె ప్రత్యేకంగా అభినందించారు. వీవీ.రామారావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజలు ఈ ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కోనేరు రాజేష్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం అంటే చిన్న చిన్న చికిత్సలు చేస్తారని అనుకున్నామే కాని ఈ విధంగా ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ళ రాజేష్, ముమ్మనేని ప్రసాద్, జాస్తి సురేష్, పొట్లూరు సాయి బాబు, భానుప్రకాష్, బంగారు మురళీకృష్ణ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, దేవరపల్లి ఆంజనేయులు, గద్దె రమేష్, కోడూరు ఆంజనేయ వాసు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## వన్ మంత్--వన్ వార్డు కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-వన్ మంత్--వన్ వార్డు కార్యక్రమం పేరుతో నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా ఎన్నో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు లోని 14వ డివిజన్ నల్లూరి వారి కళ్యాణమండపంలో 'వన్ మంత్--వన్ వార్డు' కార్యక్రమం భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కలెక్టర్ లక్ష్మిశా పాల్గొని ప్రజల నుంచి సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా జరుగుతోందని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు ఈ ప్రజాదర్బార్‌లో పాల్గొని ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతిపత్రాలను స్వీకరిస్తున్నారని చెప్పారు. ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను ఈ ప్రజాదర్బార్‌లో పరిష్కరిస్తున్నారని వెల్లడించారు. కలెక్టర్ కూడా స్వయంగా ఈ ప్రజాదర్బార్‌లో పాల్గొని చాలా ఓపికగా ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ వన్ మంత్--వన్ వార్డు కార్యక్రమాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్ణ రమేష్, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,రాధారపు యల్లబాబు, పోతంశెట్టి నాగేశ్వరరావు, గాదిరెడ్డి అమ్ములు, యడ్లపల్లి నాగరాజు, గరికపాటి బద్రి, రేపాకుల ప్రసాద్, కొక్కిరి తిరుపతయ్య, రాయి రంగమ్మ, మైలమూరి పీరుబాబు, మొకర ఆదిబాబు, షేక్ ఫాతిమా, సుంకర వెంకన్న, కొండల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం.

ఎమ్మెల్యే బొండా ఉమా..ఇంటింటికి

తెలుగుదేశం కార్యక్రమంతో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి. గద్దె అనురాధ



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గద్దె అనురాధ తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ చీణూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారం తమకు అలంకారం కాదని, ప్రజలకు సేవ చేసే బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి, సమస్య పరిష్కారం జరిగే వరకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. వెంటనే పరిష్కారం సాధ్యం కాకపోయినా, ఎప్పుడు పరిష్కారం అవుతుందో ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించే విధానాన్ని అమలు చేస్తున్నామని ఉమా వివరించారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ఇచ్చిన ప్రతి అర్జీకి స్పందన లభిస్తుండటంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం కింద లబ్ధి అందని వారు పెద్ద సంఖ్యలో ప్రజా దర్బార్‌కు వచ్చారని చెప్పారు. వారి నుంచి గ్రీవెన్స్ దరఖాస్తులు స్వీకరించి, ప్రతి అర్జీకి ప్రత్యేక నంబర్ కేటాయించి ప్రభుత్వానికి పంపిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన మ్యాపింగ్ సిస్టమ్ కారణంగా ఇల్లు, విద్యుత్ కనెక్షన్, ఆదాయపు పన్ను, నాలుగు చక్రాల వాహనం లేదా ఇతర వివరాల ఆధారంగా కొంతమంది అనర్హుల జాబితాలో కొనసాగుతున్నారని, అందువల్ల గత ఏడాది లబ్ధి పొందిన కొందరికి ఈసారి "తల్లికి వందనం" అందలేదని, మరికొందరికి తక్కువ మొత్తం జమైందనే ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాసనసభ్యుల కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరింత బాధ్యతతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గద్దె అనురాధ మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ లోని 21వ డివిజన్‌లో ఎమ్మెల్యే బోండా ఉమా తో పాటు వారి ఇద్దరి కుమారులు ప్రతిరోజు "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ప్రజల ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ప్రజల అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. అదే సమయంలో కొందరు ఇంటి స్థలాల సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని, ఆ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అర్హులైన వారికి ఇంటి స్థలాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సూచనలు, సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం ద్వారానే మంచి పాలన సాధ్యమవుతుందని, "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం అదే లక్ష్యంతో కొనసాగుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు చీణూ కూటమి రాష్ట్ర నాయకులు జిల్లాస్థాయి నాయకులు సెంట్రల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఇన్చార్జులు పాల్గొన్నారు.

## కనుపూరు కు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముదు సి.ఎమ్. ఆర్.ఎఫ్. చెక్ లను అందించిన ఎమ్మెల్యే 'బత్తుల'.., కు, ముక్కా రాంబాబు కు కృతజ్ఞతలు..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు సి.ఎం.ఆర్.ఎఫ్. 84 లక్షలకు పైగా విలువైన చెక్ లను ఒకేసారి 140 మంది లబ్ధిదారులకు అందించి రికార్డు సృష్టించారు. సి.ఎమ్. ఆర్.ఎఫ్. ద్వారా వచ్చిన చెక్ లను కోరుకొండ మండలం కనుపూరు గ్రామానికి చెందిన ములపర్తి వీరబాబుకి 43,795, అలాగే ముప్పిడి వీరయ్యకి 35,795- సురభి ప్రదీప్ కుమార్కి 92,718 రూపాయల చెక్ లను శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా గాదరాడ గ్రామంలో అందించారు. .చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ఈ ఆర్థిక సహాయం రావడానికి కృషి చేసిన స్థానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముక్కా రాంబాబు కి, కూటమి నాయకులకు, మరియు చెక్ లను అందించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి లబ్ధిదారులు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. ఆ ముగ్గురు కుటుంబాల సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



# ఆరోగ్య పరిశోధన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

### దేశవ్యాప్తంగా 4,925 ఆరోగ్య పరిశోధన ప్రాజెక్టులకు ఆమోదం - పరిశోధన సామర్థ్యాల విస్తరణకు కీలక చర్యలు




విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-పార్లమెంట్ లో దేశంలో ఆరోగ్య పరిశోధన రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం, వైద్య కళాశాలలు, పరిశోధనా సంస్థల్లో అత్యాధునిక పరిశోధన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, ప్రజారోగ్య సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను అందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం "ఆరోగ్య పరిశోధన ప్రోత్సాహం కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి" కేంద్ర రంగ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్రావు జాదవ్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మంత్రి సమాధానం ఇస్తూ ఈ కేంద్ర రంగ పథకం కింద మల్టీ ఈ యూనిట్లలో ఏర్పాటైన స్థానిక పరిశోధన సలహా కమిటీలు, పరిశోధన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి ఆమోదిస్తున్నాయని తెలిపారు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 4,925 పరిశోధన ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయి. వీటిలో 1,796 ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తికాగా, 1,801 ప్రాజెక్టులు ప్రస్తుతం అమలులో ఉన్నాయి. మరో 1,282 ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉండగా, 46 ప్రాజెక్టులు వివిధ కారణాలతో విరమించబడ్డాయి అని అన్నారు కొనసాగుతున్న 1,801 పరిశోధన ప్రాజెక్టులలో 285 ప్రాజెక్టులు ఒక సంవత్సరం లోపు, 587 ప్రాజెక్టులు ఒకటి నుండి రెండు సంవత్సరాల మధ్య, 619 ప్రాజెక్టులు రెండు నుండి మూడు సంవత్సరాల మధ్య, 310 ప్రాజెక్టులు మూడు సంవత్సరాలకు పైగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నిధుల అంశానికి సంబంధించి, ఈ పథకం పూర్తిగా కేంద్ర రంగ పథకం కావడంతో రాష్ట్రాల వారీగా నిధుల కేటాయింపు ఉండదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్య పరిశోధన విభాగానికి కేటాయించిన నిధులను అవసరాలకు అనుగుణంగా వీ=ఖలు, వీ=ఎ=ఖలకు నేరుగా విడుదల చేసి పరిశోధన మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపింది. మూడు సంవత్సరాల కాలంలో (2023--24 నుండి 2025--26 వరకు) ఈ పథకం ద్వారా విశేష ఫలితాలు సాధించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్స్ ద్వారా 1,100 పరిశోధన ప్రాజెక్టులు పూర్తికాగా, 687 శాస్త్రీయ పరిశోధనా వ్యాసాలు ప్రచురించబడ్డాయి. అదనంగా 16 కొత్త సాంకేతికతలు, ప్రక్రియలు, పేటెంట్లు అభివృద్ధి చేయబడ్డాయి లేదా క్లినికల్/ప్రజారోగ్య మార్గదర్శకాల రూపకల్పనలో వినియోగించబడ్డాయి. అదేవిధంగా మోడల్ గ్రామీణ ఆరోగ్య పరిశోధన యూనిట్స్ (వీ=ఎ=ఖం) ద్వారా 158 పరిశోధన ప్రాజెక్టులు పూర్తికాగా, 140 పరిశోధనా ప్రచురణలు వెలువడ్డాయి. వీటిలో 14 పరిశోధన ప్రాజెక్టులు క్లినికల్ విధానాలు, ప్రజారోగ్య విధానాల్లో మార్పులకు దోహదపడినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఆరోగ్య పరిశోధన సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలను చేపట్టినట్లు మంత్రి సమాధానంలో వెల్లడించారు. అందులో భాగంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన 8 మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్లను "సెంటర్స్ ఆఫ్ రీసెర్చ్ ఎక్సలెన్స్ (జశీ=జు)"గా ఉన్నతీకరించడం జరిగింది. అదనపు నిధులు, ఆధునిక ప్రయోగశాల పరికరాలు, నిపుణుల మానవ వనరులు అందించడం ద్వారా ఈ కేంద్రాలను అత్యాధునిక పరిశోధనలకు అనువుగా తీర్చిదిద్దుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. దేశంలో 5 ప్రైవేట్ వైద్య కళాశాలల్లో కొత్త మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్లు (వీ=ఖం) ఏర్పాటు చేసి పరిశోధన అవకాశాలను మరింత విస్తరించినట్లు తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించేందుకు, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (చీఖీనూ)కు అనుబంధంగా వీ=ఎ=ఖ ఉప పథకం కింద వార్షిక జనాభా ఆధారిత ఆరోగ్య సర్వేను ప్రారంభించడం మరో కీలక కార్యక్రమంగా పేర్కొంది. దీని ద్వారా స్థానిక ఆరోగ్య సమస్యలను గుర్తించి శాస్త్రీయ ఆధారాలతో విధాన నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం వివరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య పరిశోధనకు చారిత్రాత్మక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పరిశోధన మౌలిక సదుపాయాల విస్తరణ, వైద్య కళాశాలల్లో పరిశోధన సంస్కృతికి ప్రోత్సాహం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, గ్రామీణ ఆరోగ్య సమస్యలపై శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశ ఆరోగ్య రంగంలో గుణాత్మక మార్పులు తీసుకురావాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆరోగ్య పరిశోధన, వైద్య విద్య, ప్రజారోగ్య రంగాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మరిన్ని పరిశోధన కేంద్రాలు, మౌలిక సదుపాయాలు, ప్రత్యేక ప్రాజెక్టులు అందేలా తాను నిరంతరం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నానని తెలిపారు. రాష్ట్ర యువ వైద్యులు, పరిశోధకులు, వైద్య విద్యార్థులు ప్రపంచస్థాయి పరిశోధన అవకాశాలు పొందేలా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలి

### డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ చేయించాలి
### విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు తక్షణం చెల్లించాలి
### ప్రతి నిరుద్యోగికి 25 నెలలుగా ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతి రూ.75 వేలు చెల్లించాలి
### అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల డిమాండ్..జిల్లా అధ్యక్షులు అనంత ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతిపత్రం అందజేత



అనంతపురం బ్యూరో జూలై 31 : నేటి శుభోదయ :డీఎస్సీ--2025 నియామకాలపై సమగ్ర విచారణ చేయించాలని, తక్షణం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేయాలని అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సీపీ నేతల డిమాండ్..జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌ను కలిసిన పార్టీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, సమన్వయకర్తలు శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి, రంగయ్య, కేతిరెడ్డి పెద్దారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నైరుతిరెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్లమెంట్ విభాగం రాష్ట్ర కార్యదర్శులు నార్పల సత్యనారాయణరెడ్డి, ఎల్ఎం మోహన్‌రెడ్డి, వీరా రామకృష్ణారెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, మాజీ మేయర్ మహమ్మద్ వసీం, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, ఇతర వైఎస్ఆర్‌సీపీ నేతలులివిద్యాశాఖ మొదట విడుదల చేసిన మెరిట్ లిస్ట్, డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకానికి సంబంధించి బేరాలు జరిగిన వీడియో పెన్‌డ్రైవ్‌ను జాయింట్ కలెక్టర్‌కు అందించిన అనంత వెంకటరామిరెడ్డి.. డీఎస్సీ నియామకాల్లో అవినీతి జరిగిన తీరును వివరించిన వైఎస్ఆర్‌సీపీ నేతలులిఅనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :లి ప్రభుత్వ ఉద్యోగం అనేది నిరుద్యోగ యువత కల. ఆ కలను చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు ఛిద్రం చేశారు. మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ జరిపారు. అర్హులను పక్కన పెట్టి అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారు. డీఎస్సీ అక్రమాలపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి సాక్ష్యాలతో సహా బహిర్గతం చేశారు. అదే సమయంలో అన్యాయానికి గురైన అభ్యర్థులు కూడా తమకు జరిగిన అన్యాయాన్ని స్పష్టంగా తెలియజేశారు.లి వాస్తవాలను గ్రహించకుండా నారా లోకేష్‌తో పాటు అధికార పార్టీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నారా లోకేష్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతూ చర్చకు రండి అంటున్నారు. ఇటీవల డీఎస్సీ అక్రమాలతో పాటు ఫీజురీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతిపై ఇటీవల యువజన విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు విజయవంతం అయ్యాయి.లి డీఎస్సీ అక్రమాలపై సాక్ష్యాఈ ఉద్యమాన్ని కొనసాగించడంలో భాగంగా ఈ రోజు అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు, డీఎస్సీ అక్రమాలపై ఆధారాలను అందజేశాం. జోన్--1లో నవీన్ అనే వ్యక్తి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి. ప్రశ్నపత్రాల తయారీలో అతని ప్రమేయం కూడా ఉంది. అతడికి మొదటి ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత అతడి పేరు లేదని కోర్టుకు వెళ్లినా ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయలేదు. టీచర్ పోస్టు కోసం బేరసారాలు జరిగిన వీడియో కూడా పెన్‌డ్రైవ్‌లో ఉంచి జాయింట్ కలెక్టర్‌కు అందజేశాం. దీనిపై కూడా సమగ్ర విచారణ చేయాలి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బర్తరఫ్ చేసి డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.9500 కోట్లు ఉన్నాయి. తక్షణం విద్యాదీవెన, వసతిదీవెన అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల నిరుద్యోగ భృతి హామీ ప్రకారం.. గడిచిన 25 నెలలకు గాను ప్రతి నిరుద్యోగికి రూ.75 వేలను ఇవ్వాలని మా నాయకులతో కలిసి జేసీకి వినతిపత్రం అందజేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. రాష్ట్రంలో డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాల్సిందే. డీఎస్సీ అక్రమాలపై వైఎస్ఆర్‌సీపీ ఇప్పటికే ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది. ఆగస్టు 3వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు.. రిలేదీక్షలు కొనసాగిస్తాం.



# మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదు

### రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్



అనంత పురం జూలై 31 నేటి శుభోదయ :16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ ..మెగా డీఎస్సీ పై మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి వైసీపీ నాయకులకు లేదని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు,వైసీపీ ఫేక్ ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని,మెగా డీఎస్సీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవేనని, ఎన్నికల హామీని అమలు చేసి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు , వైసీపీ నాయకులకు లేదు..కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శకంగా మెగా డీఎస్సీని నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందన్నారు. హామీలు ఇచ్చి విస్మరించే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు గతంలో కోర్టులను ఆశ్రయించిన వైసీపీ నాయకులు, ఇప్పుడు అక్రమాలు జరిగాయంటూ నిరాధార ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. నిజంగా అవకతవకలు జరిగాయని భావిస్తే ఆధారాలతో నిరూపించాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం మాదిరిగా హామీలు ఇచ్చి అమలు చేయకుండా తప్పించుకునే ప్రభుత్వం ఇది కాదన్నారు. నిరుద్యోగ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం త్వరలో మరో డీఎస్సీ నిర్వహించేందుకు కూడా సిద్ధంగా ఉందని మాసులు చంద్రమోహన్ తెలిపారు.

## స్థాయి పెరిగినా మూలాలు మరవకూడదు



విజయపురి సౌత్, నేటి శుభోదయ జూలై 31:ఏ వ్యక్తి ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తన మూలాలను, విలువలను ఎప్పటికీ మరవకూడదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం విజయపురి సౌత్‌లోని ఏపీఆర్డీసీ ప్రిన్సిపల్ గుత్తికొండ వెంకటరామిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యా రంగం అభివృద్ధిలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. గుత్తికొండ వెంకటరామిరెడ్డి తన ఉద్యోగ జీవితాన్ని నిరాడంబరంగా, క్రమశిక్షణతో పూర్తి చేసి విద్యార్థులు, సహచరులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుత్తికొండ వెంకటరామిరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, బోయ గోపిరెడ్డి, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, బొబ్బిలి చంద్రశేఖర్, రాహుల్, సత్యబాబు, సిహెచ్ అప్పలరాజు, షేక్ మస్తాన్, గంట ధనుంజయరావు, నరసింహులు, దేవుడు, రావుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..-కూడేరు మండలం ఉదిరిపికొండలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.. పాఠశాలలో సిసి కెమెరాల ప్రారంభం..



అనంతపురం బ్యూరో, జులై 31 నేటి శుభోదయ:పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకాంక్షించారు. శుక్రవారం కూడేరు మండలంలోని ఉదిరిపికొండ గ్రామంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ పాఠశాల పీఎంశ్రీ కింద ఎంపిక కాగా, పాఠశాలలో ఏర్పాటు చేసిన ల్యాబ్ ను పరిశీలించి, చాలా బాగా ఏర్పాటు చేశారని, ల్యాబ్ బాగుందని కితాబిచ్చారు. అనంతరం అక్కడ సిసి కెమెరాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఈ ఏడాది పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించేందుకు కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో చక్కటి ల్యాబ్ ఉందని, మంచి టీచర్లు ఉన్నారు, బాగా కష్టపడండి, విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఐ.ఎఫ్.పి ప్యానెల్ ఎలా వాడతారు, పిల్లలకి ఏ విధంగా బోధిస్తారు అనేది హెచ్ఎంతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ నాగరాజు, తహసీల్దార్ మోహన్ కుమార్, ఆయా శాఖల మండల అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా కంబాల కానుక వనితల వేడుక....!

**1,350 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసిన రామసేన అధ్యక్షుడు 'కంబాల శ్రీనివాసరావు'...**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);కోరుకొండ మండలం రాఘవపురం, బొల్లెద్దుపాలెం గ్రామాలలో గురువారం రాత్రి కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు తొలిత ఆయా గ్రామాల మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలలో నుంచి కులమతాలకు అతీతంగా మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళ మూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం, పట్టు చీరలు పంపిణీ, బంగారు వరలక్ష్మి కానుక పేరుతో వరలక్ష్మి రూపులు పంపిణీ వంటి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని, తెలిపారు. కొంతమంది స్వార్ధపరులు ప్రజలను కుల,మతాలుగా విడదీస్తుంటే, తాను కులాలు, మతాలను కలుపుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన భారతదేశం విశ్వ గురువు అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మన దేశ మహిళలు కట్టుకునే తాళి, నుదిటా పెట్టుకునే బొట్టు, కాళ్లకు చుట్లు, వంటివి ఆరోగ్య సూత్రాలని అన్నారు. మతం అనేది జీవన విధానంమని, మన భారతీయులను కులమతాలుగా విడదీసి, మన దేశాన్ని ఆక్రమించుకోవడానికి విదేశీయులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అన్ని మతాలు ఒకటే అనే భావనతో, మనమందరం అన్నతమ్ముల్లాగా కలిసి జీవించాలని కోరారు. అనంతరం రాఘవపురం గ్రామంలో 550 మంది మహిళలకు, బొల్లెద్దుపాలెం గ్రామంలో 800 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా 'ధర్మపథం' సాంస్కృతిక కార్యక్రమం




విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-ఇంద్రకీలాద్రి ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తులకు ఆధ్యాత్మిక భావనను పెంపొందించేలా నిర్వహిస్తున్న "ధర్మపథం" సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.సాయంత్రం నుండి ప్రారంభమైన ఈ సాంస్కృతిక వేదికపై భరతనాట్య ప్రదర్శన నయనానందకరంగా సాగాయి.గుడివాడ కు చెందిన సరితా నెహ్రూ బృందం అత్యంత ప్రతిభావంతంగా ఈ నృత్యార్చనను గావించారు. దుర్గమ్మ సన్నిధిలో శాస్త్రీయ నృత్య రీతులతో దేవతా మూర్తులను కీర్తిస్తూ వారు చేసిన ప్రదర్శనలు తిలకించిన భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.కార్యక్రమంలో భాగంగా కళాకారులు పలు ఆధ్యాత్మిక, భక్తి రస పూరిత కీర్తనలకు అద్భుతమైన అభినయాన్ని, నృత్య రీతులను జోడించి ప్రదర్శించారు. విశిష్టమైన ఆధ్యాత్మిక అంశాలపై కళాకారులు అద్భుతంగా నృత్యం చేశారు.దుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ సాంస్కృతిక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి, కళాకారుల ప్రతిభను కరతాళ ధ్వనులతో అభినందించారు. ఆలయ అధికారులు ప్రదర్శన ఇచ్చిన కళాకారులను ఘనంగా సత్కరించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సిసిఎల్ఎ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి జి.జయలక్ష్మి కుటుంబం



విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-శ్రీ కనకదుర్గమ్మ వారిని శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సిసిఎల్ఎ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి జి. జయలక్ష్మి కుటుంబంతో కలిసి దర్శించుకున్నారు.ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ఆలయఈవో వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 30 శాతం స్థానాల్లో బిజెపి పోటీ ఖాయం..!




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి నుండి భారతీయ జనతా పార్టీ 30 శాతం అభ్యర్థులు పోటీ చేసే విధంగా చర్చలు ఉంటాయని బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర వెల్లడించారు. కోరుకొండలో గురువారం సాయంత్రం స్థానిక ఆదిత్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రాజానగరం నియోజకవర్గ బిజెపి సంస్థాగత సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. ముందుగా పాత్రికేయుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమి రాజానగరం నియోజకవర్గం నుండి జడ్పీటీసీ 30 శాతం, ఎంపీటీసీలు పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాము అన్నారు. గ్రామ పంచాయతీల ఎన్నికల్లో అన్ని చోట్ల బీజేపీ పోటీ చేస్తుందని, అయితే కూటమి పార్టీలతో బీజేపీ ఆశించిన విధంగా చర్చలు సఫలమైతే ఆ మేరకు పోటీ ఉంటుందన్నారు. బీజేపీ, ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారం రాష్ట్ర అభివృద్ధిలో ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ఆ మేరకు క్షేత్రస్థాయిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఓటర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల పోలవరం సందర్శన యాత్రను జిల్లా భారతీయ జనతా పార్టీ నిర్వహించిందని, ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారం ఉందన్నారు. 300 కార్లతో వెయ్యి మంది కార్యకర్తలు, నాయకులు పోలవరం సందర్శన యాత్ర నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ ఎం.ఎస్.ఆర్ కృష్ణరాజు, ఏ.పీ.ఆర్. చౌదరి, బిజెపి రాజానగరం నియోజకవర్గం మాజీ కన్వీనర్, సీనియర్ నాయకుడు నీరుకొండ వీరన్న చౌదరి, కోరుకొండ మండలం బిజెపి అధ్యక్షుడు అడపా సుధీర్ కుమార్, సీనియర్ నాయకులు మోది సత్తిబాబు, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మద్దిపాటి రజని, సీతానగరం మండలం బిజెపి అధ్యక్షురాలు వెంకట లక్ష్మీ, రాజానగరం మండలం అధ్యక్షుడు శివ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామవరప్పాడులో శాకాంబరీ దేవిగా అలంకరించిన వెంకమ్మ పేరంటాలమ్మను దర్శించుకున్న యార్లగడ్డ దంపతులు

**-ఆషాఢ మాస సారె సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే -విజయవాడ రూరల్ లోని 9 గ్రామాలను వీఎంసీలో విలీనం చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధిక టిడిఎస్ నీటి సమస్యకు వీఎంసీ విలీనమే శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే -రామవరప్పాడులో రెండు 33 కేవీ సబ్‌స్టేషన్లను మంజూరు చేసిన ప్రభుత్వం: యార్లగడ్డ -9 గ్రామాల విలీన అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి మళ్లీ తీసుకెళ్తా: ఎమ్మెల్యే యార్లగడ్డ -ఆలయ అభివృద్ధిలో కమిటీ 90 శాతం లక్ష్యాలు సాధించింది: యార్లగడ్డ వెంకట్రావు -ప్రతి శుక్రవారం 600 నుంచి 1000 మందికి అన్నదానం అభినందనీయం: ఎమ్మెల్యే యార్లగడ్డ**



విజయవాడ, జులై 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ)లో విలీనం చేయడమే తన లక్ష్యమని గన్నవరం ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శుక్రవారం రామవరప్పాడులోని శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ వారి దేవస్థానంలో ఆషాఢ మాస ఉత్సవాల సందర్భంగా శాకాంబరీ దేవిగా అలంకరించిన అమ్మవారిని యార్లగడ్డ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజులబజార్ లోని అమ్మవారి పుట్టిల్లు నుండి మంగళవాయిద్యాలు నడుమ ఆషాఢ మాస సారే ను సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించి స్వయంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను ఆలయ అభివృద్ధి పై ఏమి ఆశించి కమిటీని నియమించానో అందులో 90 శాతం నెరవేర్చరని చెప్పారు. పల్లకి సేవను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రతి శుక్రవారం భక్తులందరికి అన్నవితరణ చేయడం జరిగిందన్నారు. ఈ ఆలయం దినదినాభివృద్ధి చెంది అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. విజయవాడ రూరల్ మండలంలోని రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి, అంపాపురం, నైనవరం, పాతపాడు, నున్న గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా మౌలిక సదుపాయాల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. 40 నుంచి 50 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరుల్లా జీవిస్తున్నారని అన్నారు. కేవలం అర కిలోమీటరు దూరంలో కృష్ణానది నీరు అందుబాటులో ఉన్నప్పటికీ సుమారు లక్షన్నర మంది ప్రజలు అధిక టిడిఎస్ ఉన్న నీటిని తాగాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. కొన్ని ప్రాంతాల్లో టిడిఎస్ స్థాయిలో 800 నుంచి 3000 వరకు నమోదవుతున్నాయని, ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. తాగునీరు, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, రహదారులు, విద్యుత్ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం వీఎంసీలో విలీనం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రామవరప్పాడులో విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెండు 33 కేవీ సబ్‌స్టేషన్లను మంజూరు చేసిందని తెలిపారు. ఒక సబ్‌స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉండగా, మరొకదానికి స్థల సేకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. గన్నవరంలో చెత్త సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, డంపింగ్ యార్డు సమస్యను అధిగమించేందుకు చెత్తను జిందాల్ ప్లాంట్‌కు తరలిస్తున్నామని చెప్పారు. వీఎంసీ విలీన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి మరోసారి తీసుకెళ్లనున్నట్లు యార్లగడ్డ తెలిపారు. అవసరమైతే గన్నవరం వరకు గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌ను విస్తరించాలని కోరుతానన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లను కలిసి ఈ అంశంపై చర్చిస్తానని వెల్లడించారు. అంతకు ముందు ఆలయ కమిటీ గత ఆరు నెలలుగా ప్రతి శుక్రవారం 600 నుంచి 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గొడ్డళ్ల చినరామారావు , ఆలయ కమిటీ చైర్మెన్ పట్టపు చంటి, ఆలయ ఈవో ప్రియాంక, గ్రామ పార్టీ అధ్యక్షులు నాబిగాని కొండయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లా ఆనంద్, మాజీ సర్పంచ్ అద్దేపల్లి సాంబశివ నాగరాజు, బొమ్మసాని అరుణ కుమారి, కొంగన రవి, మున్నంగి సత్యనారాయణ, మేకల స్వాతి , పరుచూరి నరేష్ , సర్నాల బాలాజీ, మొక్కపాటి చైతన్య , ఉలాస శివ, కళ్లేపల్లి రామకృష్ణ రాజు, విజ్జి నాగరాజు, అడ్డగిరి రామకృష్ణ, మేకల స్వాతి, పుట్టి నాగరాజు, రత్నం నాగేశ్వరరావు, సంధ్య, గంధం గోవర్ధన రావు, కునపురెడ్డి నాని, మల్లిఖార్జున రావు ,కూటమి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కృష్ణా జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ

**-ఆగస్టు 30 వరకు ఫారం-6, 7, 8 ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరణ-అక్టోబర్ 3న తుది ఓటరు జాబితా ప్రచురణ..-ముసాయిదా ఓటరు జాబితా వివరాలను వెల్లడించిన జిల్లా ఎన్నికల అధికారి, ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఎం నవీన్**



మచిలీపట్నం, జూలై 31( అజయ్ నారగాని - నేటి శుభోదయ )భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)--2026 కార్యక్రమంలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాను శుక్రవారం ప్రచురించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి, ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ఎం నవీన్ కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముసాయిదా ఓటరు జాబితా వివరాలను వెల్లడించారు. ముసాయిదా జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే నిర్ణీత గడువులోగా క్లెయిమ్స్, అభ్యంతరాలు సమర్పించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 5, 2026 నుంచి ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, జూన్ 15 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ చేపట్టారని తెలిపారు.ముసాయిదా ఓటరు జాబితాలో మొత్తం 14,05,580 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 6,79,271 మంది పురుషులు, 7,26,266 మంది మహిళలు, 43 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 537 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. జూన్ 5 నాటికి జిల్లాలో మొత్తం 15,43,242 మంది ఓటర్లు ఉండగా, ఎన్యూమరేషన్ ప్రక్రియలో 1,37,662 ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి రాలేదని చెప్పారు. వీరిలో 56,346 మంది మరణించిన వారు, 34,650 మంది ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో ఓటరుగా నమోదైన వారు, 24,603 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, 21,970 మంది గైర్హాజరైన వారు, 93 మంది ఇతర కారణాలకు చెందినవారు ఉన్నారని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ వివరాలను పరిగణనలోకి తీసుకుని ముసాయిదా ఓటరు జాబితా రూపొందించినట్లు పేర్కొన్నారు.నియోజకవర్గాల వారీగా గన్నవరంలో 2,55,178, గుడివాడలో 1,82,993, పెడనలో 1,58,667, మచిలీపట్నంలో 1,78,860, అవనిగడ్డలో 1,97,735, పామర్రులో 1,72,735, పెనమలూరులో 2,59,412 మంది ఓటర్లు ముసాయిదా జాబితాలో ఉన్నట్లు తెలిపారు.ముసాయిదా ఓటరు జాబితాను సంబంధిత ఏఈఆర్వో కార్యాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలు, అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ముసాయిదా జాబితా సాఫ్ట్ కాపీలను అందజేసినట్లు చెప్పారు.ఆగస్టు 30, 2026 వరకు ముసాయిదా జాబితాపై క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావడానికి ఫారం-6, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించేందుకు ఫారం-7, పేరు, చిరునామా, పోలింగ్ కేంద్రం, ఇతర వివరాల్లో మార్పులు చేసుకోవడానికి ఫారం-8 ద్వారా సంబంధిత ఏఈఆర్వో, బీఎల్వో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.ఆగస్టు 30 వరకు అందిన క్లెయిమ్స్, అభ్యంతరాలు, నో మ్యాపింగ్ కేసులు, ఇతర అనుమానాస్పద నమోదులను సెప్టెంబర్ 28, 2026లోగా పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం అన్ని సవరణలు పూర్తి చేసి అక్టోబర్ 3, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు.ప్రతి ఓటరు తమ పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని, పొరపాట్లు ఉంటే లేదా కొత్తగా పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత ఫారాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు.రాజకీయ పార్టీలు, ప్రజలు, బూత్ లెవల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి తప్పులు, తేడాలు లేని నాణ్యమైన ఓటరు జాబితా రూపొందించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.సమావేశంలో డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ పోతురాజు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మెట్రో డిజిటల్ స్టూడియోలో జరిగిన కెమెరాల దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష - రూ.5వేలు జరిమానా

గుడివాడ, జులై 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గత సంవత్సరం గుడివాడ పట్టణంలోని నెహ్రూ చౌక్ ప్రాంతంలో ఉన్న మెట్రో డిజిటల్ ఫోటో స్టూడియోలో జరిగిన కెమెరాల దొంగతనం కేసులో నిందితుడికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ గౌరవ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, గుడివాడ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

**కేసు వివరాలు**

నాయని ప్రభ కుమార్ అనే వ్యక్తి గుడివాడ పట్టణంలోని నెహ్రూ చౌక్ ప్రాంతంలో ఉన్న మెట్రో డిజిటల్ ఫోటో స్టూడియోలో కెమెరాలను దొంగిలించిన ఘటనపై స్టూడియో యజమాని ముప్పల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడివాడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత లోని సంబంధిత సెక్షన్ల కింద దొంగతనం కేసు నమోదు చేయబడింది.

**దర్యాప్తు**

ఈ కేసులో అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, చోరీ చేసిన కెమెరాలు ముద్దాయి నుండి రికవరీ చేసి,కేసుకు సంబంధించిన అన్ని సాక్ష్యాధారాలను సేకరించి గౌరవ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, గుడివాడ న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

**కోర్టు విచారణ**

గుడివాడ రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జే. ఆర్. కే.హనీష్ పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషన్ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ( ఏపీపీ ) శ్రీమతి ఆర్. గీత సమర్థవంతంగా వాదనలు వినిపించారు.

**తీర్పు**విచారణలో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన గౌరవ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి పి . గాయత్రి నిందితుడు నాయని ప్రభ కుమార్ పై అభియోగాలు బుజువయ్యాయని నిర్ధారించి, ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా కేసు దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించిన దర్యాప్తు అధికారి, కోర్టు సిబ్బంది మరియు ప్రాసిక్యూషన్ బృందం కృషిని పోలీసు అధికారులు అభినందించారు.

# అంతర్గత జల రవాణాకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం : కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్




విజయవాడ, జూలై 31 (నేటి శుభోదయ):-పార్లమెంట్ లో దేశంలో అంతర్గత జల రవాణా ను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలవాహక్ పథకం పురోగతిపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్‌సభలో ప్రశ్నించగా, కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమగ్ర వివరాలను వెల్లడించారు.ఎంపీ కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, ప్రస్తుతం జలవాహక్ పథకం కింద 12 మంది కార్గో యజమానులు నమోదు చేసుకోగా, వారిలో 7 మందికి ఆమోదం లభించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అయితే ఇప్పటివరకు ఎటువంటి కార్గో యజమాని ప్రోత్సాహకానికి సంబంధించిన క్లెయిమ్ సమర్పించకపోవడంతో, ఇప్పటివరకు ఎలాంటి ప్రోత్సాహకాలు విడుదల కాలేదని స్పష్టం చేసింది.ప్రస్తుతం జాతీయ జలమార్గం--1 (వారణాసి--కోల్‌కతా), జాతీయ జలమార్గం--2 (కోల్‌కతా--పాండు, గౌహతి) మార్గాల్లో షెడ్యూల్డ్ సేవలు నిర్వహిస్తున్నట్లు, వాటి కోసం 8 అంతర్గత జల రవాణా (×ఔె) నౌకలు సేవలందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సేవల సామర్థ్య వినియోగం కూడా ఆశాజనకంగా ఉందని ప్రభుత్వం వెల్లడించింది. కోల్‌కతా--వారణాసి మార్గంలో నౌకల సగటు సామర్థ్య వినియోగం 79.34 శాతం, కోల్‌కతా--పాండు మార్గంలో 71.05 శాతంగా నమోదైంది. ఒక్కో ప్రయాణానికి సగటు వ్యయం వరుసగా 21.44 లక్షలు, 33.32 లక్షలుగా ఉందని వివరించింది.జలవాహక్ పథకం అమలుపై టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, బిర్లా వైట్ సిమెంట్ తదితర కార్గో సంస్థలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. షెడ్యూల్డ్ సేవల వల్ల అంతర్గత జల రవాణాపై విశ్వాసం పెరిగి, సరుకు రవాణా మరింత సులభతరమైందని ఆయా సంస్థలు తెలిపినట్లు తెలిపారు అలాగే, 2025--26 సంవత్సరంలో జాతీయ జలమార్గాలు--1 మరియు 2పై నిర్వహించిన షెడ్యూల్డ్ సేవలు వార్షిక లక్ష్యంతో పోలిస్తే 104.7 శాతం సరుకు రవాణా వృద్ధిని నమోదు చేయడం విశేషమని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.దేశంలో తక్కువ వ్యయంతో, పర్యావరణ హితంగా సరుకు రవాణాను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని అన్నారు. అంతర్గత జలమార్గాల అభివృద్ధి ద్వారా లాజిస్టిక్స్ వ్యయం తగ్గడంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు మరింత ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లోని జలమార్గాల అభివృద్ధి, సరుకు రవాణా అవకాశాల విస్తరణకు కూడా కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.

# కియారాకు జెరాక్స్ కాపీలా!





సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో బాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా రాజ్ కుమార్ సంతోషీ తెరకెక్కిస్తోన్న చిత్రం -బట్వారా 1947-. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న చిత్రమిది. ఇప్పటికే సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. అయితే సినిమా విడుదల కాకముందే చిత్ర యూనిట్ విడుదల చేసిన ఓ అధికారిక పాత్ర పోస్టర్ సోషల్ మీడియాలో విపరీతమైన చర్చకు దారితీసింది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నటి కనికా కపూర్ క్యారెక్టర్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కనికా కపూర్ ఫ్లోరల్ సూట్ ధరించి లైట్ బ్రౌన్ దుపట్టాతో మేకప్ లేకుండా సాదాసీదా లుక్‌లో కనిపిస్తున్నారు. అయితే ఈ పోస్టర్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆ ఫోటోలో కనిపిస్తున్నది కనికా కపూర్ లేక కియారా అద్వానీనా? అంటూ సోషల్ మీడియాలో చర్చకు తెర తీసారు. చాలామంది వినియోగదారులు పోస్టర్‌ను చూసి కియారా అద్వానీయే నటించిందేమోనని భ్రమపడుతున్నారు. ఈ పోస్టర్ క్రెడిట్స్‌లో కియారా పేరు ఎందుకు వేయలేదంటూ కొందరు కామెంట్లు చేయగా, మరికొందరు ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో డిజైన్ చేసిన పోస్టర్ అయి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇండస్ట్రీలో ఇలాంటి పనుల వల్ల నటీమణుల అసలు పోలికలు మారిపోతున్నాయని కొందరు నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పోస్టర్ వైరల్ అయిన అనంతరం కనికా కపూర్ తనపై వస్తున్న పోలికల కామెంట్లపై సరదాగా స్పందించారు. నెటిజన్లు చేసిన కామెంట్‌కు ఆమె నవ్వుతున్న ఎమోజీతో రిప్లై ఇవ్వడం విశేషం. అయితే కనికా కపూర్ ఇతర ఫోటోలను పరిశీలిస్తే అసలు కియారా అద్వానీలా కనిపించరని.. కేవలం ఈ పోస్టర్‌లోని లైటింగ్ .. మేకప్ కారణంగానే అచ్చుగుద్దినట్లు ఉండే పోలికలు వచ్చాయని అభిమానులు చర్చించుకుంటున్నారు. ఢిల్లీకి చెందిన కనికా కపూర్ -బట్వారా 1947- చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగు పెడుతున్నారు. సినిమాల్లోకి రాకముందు -ఏక్ దుజే కే వాస్తే 2- వంటి టీవీ సీరియళ్లతో పాటు పలు వెబ్ సిరీస్‌లు, మోడలింగ్ రంగంలోనూ రాణించారు. బ్యూటీ పేజెంట్స్ గెలుచుకున్న కనిక చిన్ననాటి నుంచి నటనపై ఉన్న మక్కువతో సినిమా రంగంలోకి ప్రవేశించారు. తాజాగా విడుదలైన వివాదాస్పద పోస్టర్ పుణ్యమా? అని కనిప కపూర్ బాలీవుడ్ సర్కిల్స్‌లో మార్మో గిపోతోంది. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న చిత్రం దేశ విభజన నేపథ్యంలో సాగుతుంది. సన్నీ డియోల్, ప్రీతి జింటా, షబానా ఆజ్మీలతో పాటు కరణ్ డియోల్, కనికా కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాకు ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అంది స్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# నాగచైతన్య చిత్రం వృషకర్మ



నాగచైతన్య హీరోగా తెరకెక్కుతున్న చిత్రానికి 'వృషకర్మ' అనే పేరుని ఖరారు చేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఫస్ట్‌లుక్ విడుదలైంది. ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల వేదికగా ఈ సినిమాలోని నాగచైతన్య లుక్‌ని పంచుకున్నారు. అందులోనే సినిమా పేరునీ పొందుపరిచింది చిత్రబృందం. మిథికల్ థ్రిల్లర్ కథతో, కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. మీనాక్షి చౌదరి కథానాయిక. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా రూపొందిస్తున్నాయి. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, సుకుమార్.బి నిర్మాతలు. బాపినీడు సమర్పకులు. 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రం కోసం నాగచైతన్య శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమై నటిస్తున్నారు. ఆయనొక నిధి అన్వేషకుడిగా, గాఢతతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. "విజయవంతమైన 'విరూపాక్ష' తర్వాత దర్శకుడు కార్తీక్ దండు పురాణాల్ని, చరిత్రని మేళవించి భారీ హంగులతో రూపొందిస్తున్న చిత్రమిది. నాగచైతన్య ఇంతకుముందు ఎప్పుడూ లేని రీతిలో ఓ కొత్త రకమైన లుక్‌లో కనిపించనున్నార"ని తెలిపాయి సినీ వర్గాలు. ఈ చిత్రానికి సంగీతం: అజనీశ్ బి.లోక్‌నాథ్, ఛాయాగ్రహణం: రాగుల్ డి.హెచియన్, ప్రొడక్షన్ డిజైన్: శ్రీనాగేంద్ర తంగాల, కూర్పు: నవీన్‌నూలి.

# ధనుష్ మరో కొత్త ప్రయోగం




సూపర్ టాలెంట్, వెర్సటైల్ నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న కోలీవుడ్ హీరో ధనుష్.. మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో అభిమానులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యాడు. ఇటీవలే కుబేర సినిమాతో మంచి హిట్ అందుకున్న ధనుష్, తన నెక్స్ట్ సినిమాగా పూర్తి స్థాయి రూరల్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇప్పటివరకు వేరే వేరే జానర్స్‌లో నటించిన ఈ హీరో.. ఇప్పుడు మళ్లీ ఓ డిప్ ఎమోషనల్ కథ కోసం రెడీ అవుతున్నాడు. ఈ సినిమా ధనుష్ కెరీర్‌లో 54వ చిత్రం. సెన్సిటివ్ కథనాల్ని తెరకెక్కించడంలో దిట్ట అయిన విగ్నేష్ రాజా ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. పలు చిన్న సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ టాలెంటెడ్ డైరెక్టర్.. ఈసారి ధనుష్‌తో కలిసి ఓ డిఫరెంట్ కథను తెరపై ఆవిష్కరించనున్నట్టు తెలుస్తోంది. ఈ కాంబినేషన్ సినిమాపై అభిమానుల్లో ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ధనుష్ తలదించుకుని నిలబడిన విధానం, వెనుక కాలిపోతున్న పత్తి పంటలు కనిపించగా, గ్రామీణ వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విజువల్ చూస్తే.. ధనుష్ ఈ సినిమాలో రైతు పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. రైతుల జీవితం, కష్టాలు, నష్టాలు వంటి భావోద్వేగాలను ఈ సినిమా ప్రధానంగా ప్రస్తావించనుందని అనిపిస్తుంది. ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌కు ఇప్పటికే కొన్ని బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ ఉన్న నేపథ్యంలో.. ఈసారి కూడా మంచి మ్యూజిక్ ట్రాక్ రావొచ్చనే నమ్మకం వుంది. కథనానికి తగ్గ మ్యూజిక్‌తో భావోద్వేగాన్ని మరింత పెంచేందుకు జీవీ ప్రాసెస్‌లో ఉన్నాడట. రూరల్ బ్యాక్‌డ్రాప్‌కు అనుగుణంగా ట్రెడిషనల్ టచ్‌తో మ్యూజిక్ ఉండనుంది. వేల్స్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, థింక్ స్టూడియోస్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. లిమిటెడ్ బడ్జెట్‌తో కాకుండా, కథకు తగ్గట్టుగా మంచి ప్రొడక్షన్ విలువలతో ఈ సినిమా తెరకెక్కనుంది. ప్రస్తుతం షూటింగ్ ప్రారంభమైంది. తొలిదశలోనే సినిమా కాన్సెప్ట్‌కు సంబంధించి ఆసక్తికరంగా ప్రచారం జరగడం ఈ చిత్రానికి బజ్ పెంచుతోంది. మొత్తానికి ధనుష్ - విగ్నేష్ రాజా కాంబినేషన్ నుంచి వస్తున్న ఈ న్యూ ఏజ్ రూరల్ డ్రామా.. భావోద్వేగాలకు, రైతు సమస్యలకు అద్దం పడుతూ, థియేటర్లలో ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతి ఇవ్వనుంది. మరి ధనుష్ మళ్లీ తన నటనతో ఏ స్థాయిలో ఆకట్టుకుంటాడో చూడాలి.

# థాయ్ అందాల నడుమ నైరా స్కిన్ షో



తెలుగు సినిమా 'ఆ ఒక్కడు'తో 2009లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నైరా బెనర్జీ. మొదటి సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తదుపరి ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించింది. కానీ అక్కడ, ఇక్కడ ఆశించిన స్థాయిలో విజయాలను దక్కించుకోలేక పోయింది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఆరంజ్ సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అది కూడా ఈమెకు ఆఫర్లు తెచ్చి పెట్టడంలో విఫలం అయింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ ఈమెకు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు లేదని చెప్పాలి. మలయాళం, కన్నడం, తమిళ్ భాషల సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. కానీ అవేవి ఈమె కెరీర్‌కి టర్న్ తీసుకు రాలేక పోయాయి. దాంతో 2017 నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. కన్నడంలో ఈమె నటించి పులి సినిమా చివరిది. వెండి తెరకు దూరంగా ఉంటున్న నైరా బెనర్జీ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది. బుల్లి తెరపై ఈమెకు మంచి స్పందన లభించింది. 2019 నుంచి బుల్లి తెరపై ఈమె సందడి కొనసాగుతోంది. హిందీ టీవీ షోలు, రియాల్టీ షో ల్లో ఈమె పాల్గొనడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడంతో ఇప్పటి సినిమాల్లో సక్సెస్ దక్కించుకోలేదు. కరోనా సమయం నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్న ఈమెకు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా థాయ్‌లాండ్‌లో సెయిలింగ్‌కు వెళ్లాను అంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అక్కడి అందాలను పంచుకున్న నైరా తన అందాల విందును చేసింది. నైరా అందాలకు నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ మధ్య కాలంలో నైరా బెనర్జీ సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తోంది. అందమైన పింక్ బికినీలో ఈమె చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన థాయిలాండ్‌లో అంతకు మించిన అందమైన నైరా బెనర్జీ అందాల ఆరబోత ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంత అందంగా ఉంటే ఎలా అమ్మడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఏకంగా ఆరు మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది ఇప్పుడు ఈ ఫోటోలతో మరోసారి ఆమె వైరల్ అవుతోంది. నైరా ఇంత అందంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీలో రావాల్సిన గుర్తింపు దక్కక పోవడం నిరాశను కలిగిస్తుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా ఈ అమ్మడి యొక్క అందాల జోరు మాత్రం తగ్గడం లేదు.

## సూపర్ హిట్ ప్రాంచైజీ

# హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!




ఇప్పటికే ఆ



బాలీవుడ్‌లో హిట్ సినిమాల ప్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ప్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ప్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ప్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ప్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతు న్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్ ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.

# తన మొదటి సినిమా వెనుక కథ చెప్పిన రకుల్ ప్రీత్

కాలేజీలో ఉండగా వచ్చిన సినిమా ఆఫర్

కారు కొనాలనే ఉద్దేశంతోనే నటనకు ఓకే చెప్పానన్న రకుల్ ప్రీత్

చదువు పూర్తి చేశాకే ఇండస్ట్రీలోకి రీఎంట్రీ

ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా సొంతంగా ఎదిగానన్న రకుల్





ప్రముఖ కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ తన సినీ ప్రస్థానం ప్రారంభమైన తీరు గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సినిమాలపై మక్కువతో కాకుండా, కేవలం ఒక కారు కొనుక్కోవాలనే లక్ష్యంతోనే తాను నటిగా మారినట్లు ఆమె వెల్లడించారు. ఇటీవల జరిగిన 'రైజింగ్ భారత్ సమ్మిట్'లో పాల్గొన్న రకుల్... తాను కళాశాలలో చదువుతున్న రోజుల్లోనే కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి అనుకోకుండా అవకాశం వచ్చిందని తెలిపారు. తన ఛాయాచిత్రాలను చూసిన కొందరు ప్రతినిధులు తన తండ్రిని సంప్రదించి, సినిమాలో నటించమని కోరారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తనకు సినిమాలపై పెద్దగా అవగాహన లేకపోయినప్పటికీ, వారు రూ.5 లక్షల పారితోషికం ఆఫర్ చేయడంతో వెంటనే అంగీకరించానని చెప్పారు. ఆ డబ్బుతో కారు కొనుగోలు చేసి, తన స్నేహితుల బృందంలో సొంతంగా కారు కొన్న మొదటి అమ్మాయిగా నిలవాలనేదే తన అప్పటి ఏకైక ఆశయమని రకుల్ చిరునవ్వుతో తెలిపారు. ఆ సినిమా కోసం సుమారు 40 రోజుల పాటు చిత్రీకరణలో పాల్గొన్నానని, ఆ సమయంలో కెమెరా ముందు నటించడం తనకు ఎంతో నచ్చిందని వివరించారు. అయితే, ముందుగా తన డిగ్రీ పూర్తి చేయాలని నిశ్చయించుకుని, ఆ తర్వాతే పూర్తిస్థాయిలో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించానని ఆమె పేర్కొన్నారు. ఎటువంటి సినీ నేపథ్యం (గాడ్‌ఫాదర్) లేకుండా 2013లో తిరిగి వచ్చి, ఇక్కడి పరిస్థితులను స్వయంగా నేర్చుకున్నానని స్పష్టం చేశారు. ప్రారంభ దశలో చదువు కారణంగా కొన్ని భారీ ప్రాజెక్టులను కూడా వదులుకోవాల్సి వచ్చిందని రకుల్ తెలిపారు. రకుల్ 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో సినీ రంగప్రవేశం చేయగా, 2013లో విడుదలైన 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ప్రస్తుతం ఆమె హిందీలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న 'రామాయణ' చిత్రంలో శూర్పణఖ పాత్రలో కనిపించనున్నారు.

# 'పుష్ప' జోడీ మరోసారి?



పుష్పరాజ్‌గా అల్లు అర్జున్... శ్రీవల్లిగా రష్మిక కలిసి 'పుష్ప' సినిమాలతో చేసిన సందడి అంతా ఇంతా కాదు. మరొకరిని ఊహించుకోలేం అనేంతగా ఆ పాత్రల్లో ఒదిగిపోయారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకి హైలెట్‌గా నిలిచింది. విజయవంతమైన ఆ జోడీ మరోసారి తెరపై సందడి చేయనున్నట్టు సమాచారం. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో ముగ్గురు కథానాయికలకి చోటుందని సమాచారం. ఓ కథానాయిక దీపికా పదుకొణె ఎంపికయ్యారు. మరో పాత్ర కోసం మృణాల్ ఠాకూర్ దాదాపుగా ఎంపికైనట్టు సమాచారం. మరో కథానాయికగా రష్మిక నటించనున్నట్టు సమాచారం. ఇదివరకు జాన్వీ కపూర్ పేరు వినిపించింది. అయితే చిత్రబృందం రష్మిక మందన్నతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. అన్నీ కుదిరితే ఈ జోడీ మరోసారి తెరపై సందడి చేయడం ఖాయం. అల్లు అర్జున్ - అట్లీ కలయికలో సినిమాపై రోజుకొక ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. హాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరోని ఇందులో ఓ కీలక పాత్ర కోసం సంప్రదించినట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమాని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

## యువత సమాజానికి వెన్నెముక లాంటి వారు..

వారి నడవడిక, ప్రవర్తన తీవ్ర ప్రభావం చూపుతాయి..!!'

– వికాశ్ ఫార్మసీ కాలేజ్ నందు జరిగిన 'యూత్ కనెక్ట్' సమావేశంలో

కోరుకొండ నార్త్ జోన్ డిఎస్పి కుమారి జీవన..




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా శుక్రవారం కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వికాస్ ఫార్మసీ కాలేజీలో 'యూత్ కనెక్ట్' సమావేశం అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి నార్త్ జోన్ డిఎస్పి కుమారి జీవన, కోరుకొండ సిఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేసి తమ అమూల్యమైన సలహాలతో సమావేశాన్ని నడిపించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. నేటి యువత సమాజానికి వెన్నెముక లాంటి వారని, వారి నడవడిక మరియు ప్రవర్తన సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకుంటూ తమ ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని హితబోధ చేశారు.అలాగే, ప్రస్తుత కాలంలో సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మహిళలపై జరిగే నేరాల పట్ల ప్రత్యేక అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వాలు మరియు పోలీస్ శాఖ అమలు చేస్తున్న వివిధ రకాల రక్షణ చట్టాలు, అత్యవసర నంబర్లు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలియజేశారు. ఎక్కడైనా మహిళలకు అన్యాయం జరిగినా లేదా వేధింపులు ఎదురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.ఇదే సమావేశంలో నేటి డిజిటల్ యుగంలో విపరీతంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, లాటరీ మోసాలు మరియు సోషల్ మీడియా వేదికగా జరిగే సైబర్ క్రైమ్స్ పట్ల విద్యార్థులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఉదాహరణలతో సహా వివరించారు. వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో



ఇతరులతో పంచుకునేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలోనూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలని హెచ్చరించారు.ఈ విద్యావంతమైన మరియు చైతన్యవంతమైన కార్యక్రమంలో వికాస్ ఫార్మసీ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ టి. వి. నారాయణ, కోరుకొండ ఎస్ఐ సి.హెచ్. రమేష్, పోలీస్ సిబ్బందితో పాటు వికాస్ ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## "ఉత్తమ మండల అభివృద్ధి అధికారి రామ్ ప్రసాద్ ఎమ్మెల్యే బొలిశెట్టిలి



పెంటపాడు జూలై 31 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చటంలో ప్రభుత్వ అధికారులపాత్ర ఎంతో కీలకమైందని,రాంప్రసాద్ వంటి ఉత్తమ అధికారులను ప్రభుత్వ ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్దిరెడ్డి వి.వి.ఎస్ రామ్ ప్రసాద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం పెంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో సహనంతో ఓర్పుగా సమర్ధవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, ప్రజల అభిమానం పొందారని బొలిశెట్టి అన్నారు. పదవి విరమణ చేస్తున్న రామ్ ప్రసాద్ దంపతులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు కూటమి నాయకులు వైస్ ఎంపీపీ కొణతాల వెంకటరావు, పుల్లా బాబి, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, మైలవరపు రాజేంద్రప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 396 జీవో రద్దు చేయాలని డిమాండ్.. సత్తెనపల్లిలో 12వ రోజుకు చేరిన పెన్‌డౌన్ ఉద్యమం

ఒంటి కాలిపై నిలబడి వినూత్న నిరసన తెలిపిన దస్తావేజు లేఖర్లు



సత్తెనపల్లి, నేటి శుభోదయ జూలై 31 పల్నాడు జిల్లా :సత్తెనపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్‌డౌన్ ఉద్యమం శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దస్తావేజు లేఖర్లు ఒంటి కాలిపై నిలబడి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పోతంశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికైనా తమ మొండివైఖరిని వీడి జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పొందూరు ఆంజనేయులు, కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి శివకేశవ, నంద సాంబశివరావు, గణపవరపు రంగారావు, సౌజన్య, గంత శ్రీనివాసరావు, లింగంశెట్టి






బాజీ హనుమంతరావు, బండారుపల్లి రాఘవేంద్ర, జె. శ్రీనివాస్, సాంబయ్య, వెంకటేష్, శ్రీనివాసరావు, రామారావు, సమతతో పాటు డీటీపీ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు, దస్తావేజు లేఖర్ల సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు ముద్రించిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితాను జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ విడుదల చేశారు.



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జులై 31 :ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ఆమె విడుదల చేశారు. తదుపరి రాజకీయ పార్టీ నాయకులకు ఆమె సూచనలు చేశారు. ముద్రించిన ఓటర్ల జాబితా సాఫ్ట్ కాపీని రాజకీయ పార్టీల నాయకులకు ఆమె అందజేశారు.ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా సర్వే ముగిసిన తదుపరి జాబితాను ముద్రించామని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. తాజాగా ముద్రించిన ఓటర్ల జాబితాలో పౌరుల ఓట్లు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఎవరి ఓట్లయినా లేని పక్షంలో ఫిర్యాదులు చేయడానికి ఆగస్టు 30వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఓటర్ పేరు సవరణ చేసుకోవడానికి, ఓటు బదిలీ చేసుకోవడానికి ఆగస్టు 30వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నూతనంగా ముద్రించిన ఓటర్ల జాబితాలో పౌరులంతా తమ ఓట్లు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. పేర్లు సవరణ అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, వైసీపీ నాయకులు, మాజీ శాసనసభ్యులు కోనా రఘుపతి, బిజెపి నాయకులు రామకృష్ణ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, ఐఏఎస్ మరియు జిల్లా పోలీసు విభాగం



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జులై 31: బాపట్ల జిల్లా పోలీస్ విభాగం నుంచి లిఎస్ డిపిఓస్ బాపట్ల, చీరాల, రేపల్లి పిలుపునిచ్చారు. శుక్రవారం , బాపట్ల కలెక్టర్ ఆఫీసు లో నిర్వహించిన (మాదకద్రవ్యాల సమన్వయం) జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో వారు పాల్గొని కీలక సూచనలు చేశారు. జిల్లా లిఎస్ బి సీఐ రాంబాబు లి మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జులై నెలలో 4( ఎన్ డి పి ఎస్) గాంజా కేసులు నమోదు చేయడం , గంజాయి ని సీజ్ చేసి ముద్దాయిలని అరెస్టు చేసినట్లుగా వివరించారు. బాపట్ల జిల్లాలో 63 అబాండెడ్ గుర్తించినట్లు, వాటిలో సి సి కెమెరాలు, లైటింగ్స్ మరియు పొదలు చెట్లను తొలగించాలని సూచనలు చేశారు. రైళ్లలో జాయింట్ ఆపరేషన్ ద్వారా తనిఖీలు నిర్వహించున్నరు. రైళ్లలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆపరేషన్ వజ్రప్రహార్ కింద నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, అనధికార వాహనాలు, మైనర్లు నడిపే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లావ్యాప్తంగా సర్ప్రైజ్ చెకింగ్స్ నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు.ఎస్ డి పి ఓ చీరాల ఎండి. మొయిన్ మాట్లాడుతూ చెరువుల సాగు నిమిత్తము ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ పనిచేస్తున్నటువంటి వారి వివరాలను సేకరించాలని, వారికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వివరించారు. విద్యాసంస్థల 500 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. యువతలో అవగాహన పెంపొందించేందుకు ఈగల్ క్లబ్‌లను బలోపేతం చేయాలని తెలిపారు. డి ఎం ఢ హెచ్ ఓ గారికి డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వ్యసనగ్రస్తులకు కౌన్సిలింగ్, మెడిటేషన్ ఇతరత్రా సేవలు అందించాలని తెలిపారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972 (ఈగల్) కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, విద్యాశాఖ అధికారులు మరియు ఈగల్ సీఐ విక్టర్ , ఈగల్ సెల్ సిబ్బంది మరియు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బాపట్లలో వైభవంగా శ్రీ రుక్మిణి, లలితా దేవి అమ్మవార్లకు ఆషాడ సారే సమర్పణ



బాపట్ల నేటి శుభోదయ(రవికిరణ్) జులై 31 :స్థానిక బాపట్ల చీలు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు ఆషాడ మాసం శుక్రవారంని పురస్కరించుకొని రుక్మిణి దేవి అమ్మవారికి లలితా దేవి అమ్మవారికి ఆషాడం సారే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా మేళ తాళాలతో పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణం నుంచి బయలుదేరి చీ లు రోడ్డు రామాలయంలో అమ్మవారికి సారే సమర్పించి అదేవిధంగా అగ్రహారం శివాలయంలో అమ్మవారికి సారే సమర్పించి గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారికి సారే సమర్పించి మరల అక్కడినుంచి విచ్చేసి పాండురంగ స్వామి దేవాలయంలో రుక్మిణి దేవి అమ్మవారికి లలితా దేవి అమ్మవారికి సారే సమర్పించి విశేష పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో మహిళలు 50 మంది పైన మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు అని ఆలయ అర్చకులు తెలియజేశారు.

## జీవో 396 పై హైకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నందున వారి ఉత్తర్వులు అందేంతవరకు నిరవధిక పెన్ డౌన్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమణ.



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జూలై 31 :బాపట్ల సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 20వ తారీఖు నుండి 31వ తారీఖు వరకు జీవో 396 ను వ్యతిరేకిస్తూ బాపట్ల దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరవధికంగా పెన్ డౌన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ సంఘ సభ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ.... జీవో 396 పై హైకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నందున వారి ఉత్తర్వులు అందేంతవరకు గత 12 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక పెన్ డౌన్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమించుకుంటున్నాం. ఈ నిరవధిక పెన్ డౌన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంక్షేమ సంఘ సభ్యులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకటో తారీకు నుంచి యధావిధిగా రిజిస్ట్రేషన్ విధానం కొనసాగిస్తామని, జీవో 396 రద్దు కానీ పక్షంలో ఈ నిరవధిక పెన్ డౌన్ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ ఓ డాక్యుమెంట్ రైటర్ల అధ్యక్షుడు కారుమూరి నారాయణరావు ( బుజ్జి ), వైస్ ప్రెసిడెంట్ ఎన్ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తిమ్మిడి కొండలరావు, జాయింట్ సెక్రటరీ తుళ్ళూరు సంతోష్ గోకుల్ గుప్తా, ట్రెజరర్ విగ్రహాల శ్రీనివాసరావు, మెంబర్స్ ఉప్పాల పూర్ణచంద్రరావు, రాంబాబు, ముఖర్జీ, నూనె శ్రీనివాసరావు, పాశం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు అల్లం గోపి గారి సతీమణి గాజుల ఝాన్సీ వాణి పదవీ విరమణ మహోత్సవం గూడూరు పట్టణం లోని డిగ్రీ కళాశాలలోని అత్యంత వైభవంగా జరిగింది.




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్)జులై 31 :33 సంవత్సరాలపాటు అధ్యాపకురాలుగా సేవలు అందించి శుక్రవారం పదవీ విరమణ చేస్తున్న తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపికృష్ణ గారి సతీమణి గాజుల ఝాన్సీ వాణి పదవి విరమణ మహోత్సవం గూడూరు పట్టణంలోని ఎస్కే ఆర్ కాన్వెంట్ డిగ్రీ కాలేజీలో అత్యంత వైభవంగా జరిగింది.. తన 33 సంవత్సరాల సుదీర్ఘ అనుభవాన్ని కూలంకషంగా విన్నవించుకున్న గాజుల ఝాన్సీ వాణి. బాపట్ల పట్టణం నుండి అనేక మంది ఆప్తులు బంధుమిత్రులు, సహచర ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాళ్లు, కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తెలుగుదేశం పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రేయ, కర్పూరపు రామారావు, జిట్టా శ్రీనివాసరావు, కర్లపాలెం మండల అధ్యక్షులు ఎస్కే బాజీ, మద్దాల ముసలయ్య, తోట నవీన్, తాతా తిరుమల రావు (చినబాబు), పెద్ది సుబ్రమణ్యం పెద్ది హరి, గంటా రాములు, షాలేం రాజు, మన్నెం సురేష్,కొర్రా రమేష్ తదితరులు పాల్గొని గాజుల ఝాన్సీ వాణి గారిని ఘనంగా సన్మానించారు

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇవ్వాలి జాయింట్ కలెక్టర్ భావనకు ఏపీ.డబ్ల్యూ.జేఎఫ్ వినతి



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జులై 31:జర్నలిస్ట్ డిమాండ్స్ డే సందర్భంగా బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేతబాపట్ల జిల్లా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అర్హులైన విలేఖరులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి పింఛన్లు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( ఏపీ.డబ్ల్యూ.జే.ఎఫ్) నేతలు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ డిమాండ్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావనను జర్నలిస్టుల బృందం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళు శ్రమిస్తున్న విలేఖరుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకూ నివేశన స్థలాలు మంజూరు చేయాలని, అలాగే వయోపరిమితికి అనుగుణంగా అర్హులైన వారికి పెన్షన్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జెసి భావన స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక జిల్లా ఇంచార్జ్ కమలాకర్, ప్రజాశక్తి బాపట్ల జిల్లా విలేఖరి ఎన్.జయప్రకాష్, ప్రజాశక్తి బాపట్ల సీనియర్ రిపోర్టర్ సుభానితో పాటు సూర్య దినపత్రిక రిపోర్టర్లు ప్రభాకర్, సువర్ణ రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం సంపాదించుకున్న థింసా నృత్యం..

– భోగాపురం ఎయిర్పోర్ట్ లో ఆవిష్కృతమైన అద్భుత నృత్యం

– గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి కి సర్టిఫికెట్ ను అందజేసిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ బృందం



( నేటి శుభోదయ జులై : 31 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ?భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం దేశం లోనే అత్యధికంగా 13వేల మంది గిరిజన బాలికలతో ప్రదర్శించిన థింసా నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదయ్యింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ప్రత్యక్షంగా థింసా నృత్యాన్ని తిలకించి సంతృప్తినీ వ్యక్తం చేశారు. అనంతరం వరల్డ్ రికార్డ్స్ కు సంబంధించిన సర్టిఫికెట్ ను గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కి అందజేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సాంప్రదాయాల విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. 13,000 మంది పైబడి గిరిజన మహిళలు మరియు విద్యార్థినులు ఏకకాలంలో సంప్రదాయ థింసా నృత్యాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షే శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. ఎం.నాయక్ మాట్లాడుతూ 13వేల మంది బాలికలతో థింసా ప్రదర్శించడం చరిత్రాత్మకమని, లండన్ నుండి విచ్చేసిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టీమ్ నృత్యాన్ని తిలకించి అభినందించారని తెలిపారు. నృత్య ఏర్పాటు లో అనేక మంది సహకారం అందించారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాని పర్యటన నోడల్ అధికారి కృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి, గిరిజన సంక్షే శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రధానికి రేపు థింసా తో స్వాగతం:

ఆగస్టు 1న ఓపెన్ టాప్ జీపులో విచ్చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీ ఈ సాంప్రదాయ నృత్యంతో ఘనంగా స్వాగతం పలకనున్నారు.ప్రధానికి స్పష్టంగా కనిపించేలా కళాకారులను 433 బృందాలుగా విభజించి, వృత్తాకారంలో నిలబెట్టేలా ప్రణాళిక రూపొందించారు. ఒక్కో వృత్తం లో 50 మంది చొప్పున నృత్యం చేసేలా ఏర్పాట్లు చేశారు.ఈ ప్రదర్శనలో పాల్గొనే కళాకారులందరూ ఆకుపచ్చ బోర్డర్‌తో కూడిన పింక్ రంగు చీర, గ్రీన్ జాకెట్ ధరించి ఏకరూపతతో అలరించనున్నారు.

## ఘనంగా గోరింట పండుగ

– శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ తదియారాధన సంఘం.



ఒంగోలు, నేటి శుభోదయ ::: ఆషాఢ బహుళ విదియ సందర్భంగా శుక్రవారం ఒంగోలు గాంధీరోడ్డులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి గోరింట పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా తెచ్చిన గోరింట కొమ్మలతో ఆలయ గర్భాలయాన్ని సుందరంగా అలంకరించి, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. గోరింట అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారి దివ్యరూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఆలయానికి విచ్చేసిన భక్తురాండ్రులకు అమ్మవారి ప్రసాదంగా గోరింటను అందజేయగా, వారు ఒకరికొకరు గోరింటను చేతులకు పెట్టుకొని సంప్రదాయబద్ధంగా గోరింట పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ తదియారాధన సంఘం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.